ANDHRA BHOOMI SECUNDERABAD Phone No 74003.

Regd: A-309.

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు
క్యాజువల్ 99 అంగు వరకు
సెంట్రాక్టు కాలం అంగు 18 ౬_00
100 అం 12 నెలలు " 3_01
కంపెనీలు పెండరు కోరు నోటీసులు " 6_01
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు " 4_01

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28_00	రు. 23_00
అర్ధ సంవత్సరానికి	రు. 15_00	రు. 12_00
మూడు నెలలకు	రు. 8_00	రు. 6_20
నెలకు	రు. 2_85	రు. 2_50

సంపుటి: 2 సంచిక: 257 ★ సికిందరాబాద్, 2-7-1962 సోమవారం ★ 4 పేజీలు: 7 నయా పైసలు

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.
110351

డాక్టర్ బి.సి.రాయ్, శ్రీపురుషోత్తమదాస్‌టాండన్‌ల అస్తమయం

స్వాతంత్ర్య సమర యోధా, గేసకులు, నిరంతర త్యాగశీలురు, కాంగ్రెస్ కురువృద్ధుల మృతికి దేశమంతటా సంతాపం

నాయకమణి లేనిలోటు తీరదని

రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల శ్రద్ధాంజలి

కలకత్తా, జూలై 1

నాలుగు దశాబ్దాలుగా గాష్ట్రీ రాజకీయరంగానికి మకుటంలేని మహారాజుగా నాయకత్వం వహించిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి సి రాయ్ తమ 81 వ జన్మదినమైన నేటి రోజున ఉదయం స్వర్గస్థులైనారు

ఆయన భౌతిక దేహాన్ని నేడు సాయంత్రం ఆయన నివాసగృహానికి కొనిపోయి రాష్ట్ర అసెంబ్లీ భవనంలో అధికార లాంఛనాలతో ఉంచారు. నేటి రాత్రి ఆయన భౌతిక కాయం అక్కడనే ఉంటుంది రేపు ప్రాతఃకాలంలో ఆయన భౌతిక దేహాన్ని సలాంఛనంగా ఊరేగిస్తూ కాలాన్తర్లా స్మశానానికి కొనిపోతారు అక్కడి అంత్యక్రియలు జరుగుతాయి.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి భారత స్వాతంత్ర్య సమర యోధులలో ఒకరు అయిన డాక్టర్ బి సి రాయ్ నేటి మధ్యాహ్నం గం. 12-8 నిలకు తన నివాసంలో అస్తమించారు.

డాక్టర్ రాయ్ ఇటీవలనే అస్వస్థతనుంచి కొంత కోలుకొన్నారు. కాని అకస్మాత్తుగా తిరిగి ఉధృతమైనట్టు డాక్టర్ రాయ్ కార్యదర్శి తెలిపారు.

పశ్చిమ బెంగాల్ రాజధాని నగరంలో డాక్టర్ రాయ్ ఆరోగ్య పరిస్థితి విషమించినదనే వార్త వ్యాపించగానే పెక్కుమంది ఈ విషయాన్ని తెలుసుకోవడానికై ఆతృత చెందారు.

డాక్టర్ రాయ్ 81 వ జన్మదినోత్సవ సందర్భంగా రాజధాని నగరంలో పెక్కు సభలు నేటి ఉదయం ఏర్పాటయినాయి. జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికై డాక్టర్ రాయ్ నివాసానికి వేలాది ప్రజానీకం గుంపులు గుంపులుగా వచ్చారు.

గత ఆదివారం నుంచి ఆయనఅస్వస్థతులుగా ఉన్నారు విశ్రాంతి అవసరమైనప్పటికీ ఆయన ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగుపడినదని గత శుక్రవారం డాక్టర్లు ప్రకటించారు.

ఆ రోజునే డాక్టరు బి సి. రాయ్ తన నివాసంలో జరిగిన మంత్రివర్గ సమావేశానికి హాజరయ్యారు

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నిన్న ఇక్కడకు రాగానే అస్వస్థతగా ఉన్న ముఖ్యమంత్రిని సందర్శించేందుకై



ఆయన నివాసానికి వెళ్ళారు.

నేడు జరగవలసిన డాక్టర్ రాయ్ 81వ జన్మదినోత్సవంలోకూడా రాష్ట్రపతి పాల్గొనవలసి ఉన్నది

ఈ విషాదవార్త తెలియబడగానే రాష్ట్రపతి డాక్టర్ రాయ్ నివాస గృహానికి తరలి వెళ్ళారు

ఈ విషాదవార్త టెలిఫోన్ ద్వారా రాష్ట్రపతి ప్రధానికి తెలియజేశారు

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం విషయంపై కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంతో సుమారు అరగంటసేపు నిన్న డాక్టర్ రాయ్ చర్చలు జరిపారు

గతరాత్రి పూర్తిగా ఆయన విశ్రాంతి తీసుకున్నారు నేటి మధ్యాహ్నం కొద్దిగా గుండెలో నొప్పిగా ఉందని ఆయన చెప్పారు. కాని ఎట్టి నివారణ చర్యలు గైకొనడానికి కూడా వ్యవధి లేకపోయింది

సంగ్రహ జీవిత చరిత్ర

బెంగాల్ కురువృద్ధుడూ నవీన బెంగాల్, సుశిక్షిత భారతదేశములను గురించి కలలు గని నేడు అస్తమించిన డాక్టర్ బి. సి. రాయ్ 1882 వ సంవత్సరం జూలై 1 వ తేదీన అత్యంత మతాచార సంపన్నమైన కుటుంబంలో జన్మించారు.

బీహార్ లో డిప్యూటీ మేజస్ట్రేటుగా పనిచేసిన ఆయన తండ్రి ప్రకాష్ చంద్ర రే తల్లి అఘోర్ కామిని కేషబ్ చంద్రసేన్ నాయకత్వాన నడుస్తున్న బ్రహ్మసమాజంతో సన్నిహిత సంబంధం కలిగివుండేవారు.

కేషబ్ చంద్ర సూచన మేరకు ఆదంపతుల కుమారునికి ఆయన స్థాపించిన కొత్త బ్రహ్మసమాజపద్ధతి "విచార్" పేరు పెట్టబడింది.

బుద్ధిపూర్వకంగా గాక, అనుకోకుండానే 1901 లో రాయ్ కలకత్తా వైద్యకళాశాలలో చేరారు. 1906 లో ఆయన ఎం. బి. పూర్తిచేసి 1909 లో ఉన్నత విద్యాభ్యాసానికై ఇంగ్లండు వెళ్ళారు. అదే సంవత్సరంలో ఎల్. ఆర్. సి. పి ఎమ్. ఆర్ సి. పి. (లండన్‌లో) ఫెలోషిప్‌ను పొందారు, 1909 లోనే ఆయన 'ఫెలో ఆఫ్ రాయల్ సొసైటి ఆఫ్ మెడిసిన్" కూడా అయ్యారు.

1911 లో స్వదేశానికి తిరిగివచ్చిన తర్వాత మెడికల్ ప్రాక్టీసులో కన్నా దాన్ని బోధించటంలోనే ఆయన ఎక్కువ ఆసక్తి చూపించారు. కలకత్తా వైద్యకళాశాలలోనూ కాంటోనెమెంట్ మెడికల్ స్కూలులోనూ, కలకత్తాలోని కర్మిచయల్ మెడికల్ కాలేజీలోనూ, ఆయన పనిచేశారు.

ఉపాధ్యాయ వృత్తిమీద ఆయనకు గల మమకారంఎంత గొప్పదంటే మెడికల్ ప్రాక్టీసు బాగా పెరిగిన తర్వాత కూడా ఆయనకుదానిపై ఆసక్తి. అభిమానం తగ్గలేదు తన విద్యార్థులకు ఆయన కవలం వైద్యాన్ని గురించేగాక

(మిగతా 6వ పేజీలో)

విశ్రాంతిని మృత్యు తుల్యంగా ఎంచిన కర్మయోగి

కలకత్తా జూలై 1

"విశ్రాంతి అంటే నా మృత్యువనే అర్థం అని గత గురువారం నాడు మంత్రివర్గ సమావేశాన్ని వాయిదా వేసి విశ్రాంతి గైకొనవలసిందిగా మంత్రివర్గ సహచరులు సలహా ఇవ్వగా డాక్టర్ రాయ్ పై నిమాధానం చెప్పారట.

వారాంతికం అస్తమిస్తున్నప్పుడు రెండు వారాలపాటు విశ్రాంతి అవసరమని డాక్టర్లు సలహా చెప్పగా మహా తరళకి సంపన్నుడైన వ్యక్తి అది సహేతుకంగా కనిపించలేదు.

యథావిధారంగా సచివాలయానికి ఆయన వెళ్ళగోరగా డాక్టర్లు నివారించవలసి వచ్చింది. గురువారంనాడు లెఫ్టినెంట్ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఆయన వెళ్ళి పోవాలై తీయాలనగా మిత్రులు నివారించ వలసి వచ్చింది.

చివరకు మిత్రులు సహచరుల సలహాలకు తట్టి మంత్రివర్గ సమావేశం సంకల్పాన్ని ఆయన విడవాల్సారు

కాని శుక్రవారంనాడు తనమాటే నెగ్గించుకొని నివాసంలో గంటసేపు మంత్రివర్గ సమావేశం జరిపారు. శుభాకాంక్షలు, సంస్థల బిల్లును సమావేశం చర్చించి డాక్టర్ రాయ్ చేసిన పెక్కు సూచనలను అందులో పొందుపరచుకోవటం జరిగింది.

చివరకు తన జన్మదినోత్సవం సందర్భంగా పౌరసంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరు కావాలనే దృఢసంకల్పాన్ని ఆయన ప్రకటించారు పాల్గొనే విషయంలో ఆయనంతగా పట్టుదల చూపితే అసలా కార్యక్రమాన్నే రద్దుచెయ్యవలసి వస్తుందని పన్నిహితులు హెచ్చరిక చేసిన మీదటకాని ఆయన తన సంకల్పాన్ని మార్చుకోలేదు

(యు.ఎన్ ఐ)

ఒకేరోజు అస్తమించిన "భారత రత్న" ద్వయం

కాంగ్రెస్ సంస్థలో మహావీరులు అపూర్వ ప్రతిభావంతులు పరిధానినెహరూ అత్యంత సన్నిహితులైన డాక్టర్ బి. సి రాయ్, శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ విరువురు నేటి దుర్దినాన కన్నుమూయటంతో యావద్దేశాన్ని విషాదం ఆవరించింది

శ్రీ టాండన్ వయస్సు 80 కాగా డాక్టర్ రాయ్ వయస్సు 81 సంవత్సరాలు వారిరువురు రెండుగంటల తేడాతో శాశ్వతంగా కన్ను మూశారు.

డాక్టర్ రాయ్ శ్రీ టాండన్ విరువురిని దేశానికి చేసిన మహత్తర సేవను పురస్కరించుకొని "భారతరత్న" బిరుదంతో జాతి సన్మానించింది.

శ్రీ టాండన్ మృతి వార్తనుంచి కోలుకోకముందే అశనిపాతంవలె డాక్టర్ రాయ్ మరణవార్త తెలియటం ప్రధాని నెహ్రూ దిగ్భ్రాంతిచెందారు వెంటనే ఆయన మాట్లాడలేకపోయి. కొంతసేపు నిశ్శబ్దంగా గడిపారు.

రెండువేలకిలోమీటర్ల దూరంలో ప్రధాని నెహ్రూ అస్వస్థులుకాగా డాక్టర్ రాయ్ ఢిల్లీకి వెళ్ళి ఆయనను స్వయంగా పరీక్షించి విశ్రాంతి గైకొనవలసిందిగా సలహా నిచ్చారు. కాని ఎందరు చెప్పినా డాక్టర్ రాయ్ తీవ్రంగా అస్వస్థతతో ఉండి కూడా విశ్రాంతిమాట తన చెవిన జోరనిచ్చే వారుకాదు డాక్టర్ రాయ్ మృతివల్ల గౌహతిపుష్కరంగా పెక్కు రాష్ట్రాలు ప్రభుత్వాలు రేపటి రోజు సంతాపదినాలుగా ప్రకటించాయి ప్రధాననగరాలలోని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలేకాక, మార్కెట్లు కూడా మూసివేయ బడి ఉంటాయి.

రాష్ట్రపతి సంతాపం

"బెంగాల్ ప్రముఖనాయకుడూ నమ్మదగిన అయిన ముఖ్యమంత్రి డాక్టరు బి సి. రాయ్ నలభై సంవత్సరాలకు పైగా నాకు పరిచితుడు విశ్వాస పాత్రుడు నాకు ఒక్కనికే కాకుండా ఆయన పరిచితులందరకూ ఆయన అస్తమయం ఒక తీరని లోటు. పశ్చిమ బెంగాల్, కలకత్తా నగరాల అభివృద్ధికై ఆయన తలపెట్టిన ప్రణాళికలన్నిటినీ నిర్వర్తించడం మన విధి అని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తన సంతాపం ప్రకటించారు.

నెహ్రూ దుఃఖావేశం

డాక్టర్ రాయ్ అస్తమయ వార్త తెలుపగానే ప్రధాని నెహ్రూ దుఃఖావేశ పరవశులయ్యారు.

కొలది నిమిషాలవరకూ ప్రధానికి నోటమాడలేదు వార్త తెలియగానే ఏకాంతాన్ని అభిలషించారు.

డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ మరణించాడన్న వార్త పమ్మశక్యంగా లేదని ప్రధానినెహ్రూ సంతాపంప్రకటించారు. డాక్టర్ రాయ్ దీర్ఘకాలం జీవించి అనేక ఘనకార్యాలు సాధించిన అనంతరం కన్నుమూశారు.

అయినప్పటికీ ఆయన శక్తి, ఉత్సాహం తొణికిసలాడుతున్న నవయువకుడు ఆయన ఎల్లప్పుడూ కలకత్తా, బెంగాల్, ఇండియా గురించే ఆయన ఆలోచించే వారని శ్రీ నెహ్రూ జోహార్లు అర్పించారు.

ఆ మహాపురుషుడు మనలను విచార సాగరంలో ముంచి వెళ్ళిపోయారు ఆయన మనమధ్య లేనందుకు ఎంతో దుఃఖిస్తాం. అయితే ఆయన సాధించిన మనవిజయాన్ని కూడా మనం గుర్తుంచుకోవాలి. దేశ విభజనాంతరం బెంగాల్ లో ఏర్పడిన భయంకర సమస్యలను ఆయన ఎదుర్కొని క్రమంగా విజయం సాధించారని ప్రధాని ప్రశంసించారు.

డాక్టర్ రాయ్ కడపటి సంతకాలు

తన 81వ జన్మదినోత్సవ సందర్భంలో శుభాకాంక్షలు తెలిపేవారికి అభినందనలు వ్యక్తం చేసే సందేశంపై అంతిమ కార్యక్రమాలలో ఒకటిగా డాక్టర్ రాయ్ సంతకం చేశారు

ఆ సందేశంలో డాక్టర్ రాయ్ ఇలా పేర్కొన్నారు;

"నా జన్మదినోత్సవ సందర్భంగా సన్మానించడానికి వచ్చినవారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు డాక్టర్ల సలహాపై నేను మిమ్ములను కలవలేకపోతున్నాను"

డాక్టర్ బి సి. రాయ్ సంతకం దేసిన ఈ సందేశాన్ని నేటి ఉదయమే గేటువద్ద తగిలించారు

(యు. యన్. ఐ)

ఢిల్లీలో ప్రభుత్వ కార్యాలయాల మూత

డాక్టర్ బి. సి రాయ్ మృతివల్ల సంతాప సూచకంగా న్యూఢిల్లీలో ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటినీ రేపు మూసివేస్తారు. నేడు ప్రభుత్వ భవనాలపై పతాకాలను సగానికి దించివేశారు,

నిరాడంబర ప్రజాసేవకుడు టాండన్‌కు ప్రముఖుల జోహార్లు

అల్లాహాబాద్ జులై 1

దీర్ఘకాలంగా వ్యాధిగ్రస్తులై ఉన్న కాంగ్రెస్ మాజీఅధ్యక్షుడు రుషితుల్యుడుగా ఖ్యాతికెక్కిన శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ నేడు ఉదయం ఇక్కడ పరమపదించారు.

గత మూడేండ్లుగా శ్రీ టాండన్ రుగ్మత వల్ల శయ్యాగ్రస్తులై తమ పుత్రుడు డాక్టర్ బి కె టాండన్ ఇంట గడిపారు.

శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌కు ఏడుగురు పుత్రులు ఇద్దరు పుత్రికలు ఆయనవత్నికి వృద్ధాప్యంలో వైధవ్యం సంభవించింది

శ్రీ టాండన్ గత మూడేండ్లుగా అస్వస్థులై ఉన్నప్పటికి నేడు వారి మరణం హఠాత్తుగానే సంభవించింది.

ఉదయం 8-30 గంటలకు ఆయన హార్ట్ అటాక్ పుచ్చుకొన్నారు వెంటనే ఆయనకు దగ్గు తెరవచ్చి సొమ్మసిల్లారు

వెంటనే డాక్టర్ వచ్చి ఇంజెక్షన్ ఇచ్చారు కాని లాభంలేకపోయింది 9 గంటల 56 నిముషాలకు ఆయనశాశ్వతంగా కన్నుమూశారు.

సంగ్రహ జీవిత చరిత్ర

బాబూ పురుషోత్తమదాస్ టాండన్ అస్తమయంతో భారతదేశం వాలుగు దశాబ్దాలపాటు జాతీయ జీవనంలో ప్రముఖ పాత్ర వహించిన ఒక మహావ్యక్తిని కోల్పోయింది.

శ్రీ టాండన్ అకళంక దేశభక్తుడు, స్వాతంత్ర్య పోరాటంలో తల మున్కలుగా పాల్గొన్న యోధుడు అపారమైన నిజాయితీ, లక్ష్యశుద్ధికి పేరు పొందిన రాజకీయ నాయకుడు.

బక్కచిక్కిన శరీరం తెల్లగా వెర్రిసిన గడ్డం గాంభీర్యం ఉట్టిపడే ముఖం. అయిన్ని చూడగానే రాజర్షిని దర్శించినట్టుగా వుండేది. ఆయన నిత్యజీవనంలోకూడా మద్య మాంసాదులు విలాస వస్తువులకు దూరంగా వుంటూ ఋషి జీవనాన్నే గడిపేవారు.

దేశీయ భాషలు ముఖ్యంగా హిందీ భాషాభివృద్ధికి హిందీ సాహిత్య విశారదుడికి ఆయన అవిరళ కృషి చేశారు. శ్రీ టాండన్ సంపూర్ణ సహకారం

త్రివేణీ సంగమంలో భౌతిక కాయానికి అంత్యక్రియలు

అల్లాహాబాద్, జూలై 1

గంగా, యమునా, సరస్వతీ, త్రివేణీ సంగమతీరంలో రాజర్షి పురుషోత్తమదాస్ టాండన్ భౌతికదేహానికి నేటి రాత్రి దహన సంస్కారం జరిగింది.

టాండన్ జేష్ఠపుత్రుడు శ్రీ స్వామి ప్రసాద్ టాండన్ వేద మంత్రాచార సంయుక్తంగా తన తండ్రికి అంత్యక్రియలు జరిపారు.

రాత్రి 9 గంటల 45 నిముషాలకు టాండన్ చితికి అగ్నిసంస్కారం జరిగింది

కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బిశ్వనాథ్ దాస్ ముఖ్యమంత్రి శ్రీ కె. డి. మాలవీయ శ్రీ రాజబహదూర్ ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ టి. యన్. సింగ్ ఉత్తర ప్రదేశ్ మంత్రులు క్రియలకు హాజరైన వారిలో ముఖ్యులు

గౌరవసూచకంగా రాష్ట్ర పోలీసు దళం మున్మూరు గాలిలోకి సుపాకులు పేలుస్తూ వందనం సమర్పిస్తుండగా శ్రీ స్వామి ప్రసాద్ టాండన్ తన తండ్రికి అత్మసంస్కారం చేశారు

సాయంత్రం ఆరుగంటలకు నివాస గృహాలనుంచి టాండన్ భౌతికకాయాన్ని ఊరేగిస్తూ స్మశానానికి కొనివచ్చేవరకి 9 గంటలైనది

మార్గానికి ఇరువైపులా వేలాది ప్రజలు బారులుదీర్చి నిలచి శ్రద్ధాంజలి సమర్పించారు.

బ్రహ్మపుత్రానది పునర్విజృంభణ

డిబూగడ్, జూలై 1

గత 24 గంటలలో బ్రహ్మపుత్రానది నీటిమట్టం 12 అంగుళాలు పెరగటంతో ఇప్పటికే వరదలో ఉన్న ఆ నది తిరిగి విజృంభించింది

నేడు నది నీటిమట్టం 342.80 అడుగులు

వరద ప్రభావానికి గురిఅయిన విస్తృత ప్రాంతం అంతటా ఇప్పటికి పరిస్థితి విషమంగానే ఉన్నది. (పి టి, ఐ.)

పోయింది.

నెహ్రూ సంతాపసందేశం

ప్రధాని నెహ్రూ శ్రీ టాండన్ మృతివల్ల తమ సంతాపాన్ని తెలుపుతూ శ్రీ టాండన్ కుటుంబ సభ్యులకు అలహాబాదు జిల్లా మెజిస్ట్రేటు ద్వారా సందేశాన్ని అందజేశారు.

"శ్రీ టాండన్ కాలధర్మం చెందినందుకు నాసంతాపాన్ని శ్రీ టాండన్ కుటుంబానికి అందజేయండి. ఆయన నా చిరకాలమిత్రులు అమదరులలో ఒకరు ఆయనంటే నాకెంతో ప్రేమ ఆదరముండేది తన దేశ శ్రేయోసాధనకై సేవామయమైన తన సంపూర్ణ జీవితాన్ని గడిపారాయన. నిజాయితీకి నిరాడంబర జీవితానికి ఆయన ప్రతీకం. ఆయన అస్తమయం మనకు తీరనిలోటు.

నా తరపున ఆయన గృహానికికొన్ని పూలను పంపించండి."

రాష్ట్రపతి విచారం

శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ అస్తమయంపై రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఒక ప్రకటన విడుదల 'ఆయన త్యాగమయ జీవితం, భారత సంస్కృతిపై ఆయనకు గల మక్కువ మన కందరికీ ఉత్తేజ పూరితాలు"అని అన్నారు.

కేంద్ర దేశీ సంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి "నిర్భయంగా తన భావాల్ని వ్యక్తపరచి తామ చిత్తశుద్ధితో నమ్మిన ఆదర్శాలకోసం ఎన్ని కష్టాలొచ్చినా లెక్కచెయ్యక వాటికోసం పోరాడిన వ్యక్తి టాండన్ జీ"అని ప్రశంసించారు

రాజేంద్రప్రసాద్ సందేశం

'సంకల్ప బలిమిగల రాజర్షి అని శ్రీ టాండన్ ను మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వర్ణించారు. మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి సుబ్బరాయన్ "ఆయన చిత్తశుద్ధిని సందేహించటానికి వీల్లేదు."

ఒరిస్సాగవర్నర్ "సిద్ధాంతాలకు తన జీవితాన్ని అంకితంచేసిన గొప్ప దేశభక్తుడు శ్రీ టాండన్:

ఎమ్. జి. బ్రదర్స్ లారీ సర్వీస్
(రోజు వారీ పార్సిల్ సర్వీసు)



జంటనగరాలలో మా బుకింగ్ ఆఫీసులు
15-8-519 పాత ఫీల్ ఖానా
హైదరాబాద్
మరియు
సికిందరాబాద్ లలో
రేపు, 1962 జూలై 3వ తేదీన
తెరువబడు చున్నవని ప్రకటించడానికి
సంతోషిస్తున్నాము

రైలుచార్జీల హెచ్చింపు పట్ల నిరసనగా దేశవ్యాప్త ప్రదర్శనలు

బొంబాయి జూలై 1

నేటి నుంచి అమలులోనికి వచ్చిన రైలు ప్రయాణ రవాణా ఛార్జీల పెరుగుదలకు నిరసనగా దేశం మొత్తం మీద ప్రదర్శనలు సాగిస్తున్న 600 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఈ ప్రదర్శకుల్లో లోక్ సభ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎ. కృష్ణన్, 12 మంది కేరళ కమ్యూనిస్టు శాసన సభ్యులు వున్నారు. వీరు రాష్ట్రంలో వివిధ పాంతాల్లో అరెస్టు కాబడారు.

భారత కమ్యూనిస్టు పార్టి జనసంఘ్ స్వతంత్ర పార్టీలు విడివిడిగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలు, శాంతియుతంగా సాగినవి.

అట్టల్ని పట్టుకొని ప్రదర్శకులు జట్టుజట్టుగా రైలు స్టేషన్లలో ప్రవేశించి పెంచబడిన రేట్లను ఉపసంహరించుకోవాలని. నినాదాలిచ్చారు. ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతంలో సుమారు వెయ్యి మంది జనసంఘ వాలంటీర్లు ఈ విధంగా ప్రదర్శనలు జరిపారు

అహమదాబాదులాంటి ఇతర ప్రదేశాల్లో ప్రదర్శకుల గుంపులు వ్యాసింగార్ రైళ్లలోనికి టిక్కెట్లులేకుండా ప్రవేశించినందువల్ల పోలీసులు అరెస్టు చేశారు.

కేరళ మధ్యప్రదేశ్‌లలో ప్రదర్శకుల గుంపులు రైలుమార్గంపై బైరాయించి రైళ్లను కదలనివ్వకుండా చెయ్యాలని ప్రయత్నించారు. పోలీసులు వారిని అక్కడినుంచి వాన్‌లలో తీసుకెళ్లి దూరంగా వదిలిపెట్టారు

ఫిలిప్పైన్స్‌లో భూకంపం

మనీలా, జులై 1

ఫిలిప్పైన్స్ రాజధాని మనీలాకు ఉత్తరదశలోఉన్న రెండు పట్టణాలలో నేడు ఉదయం భూకంపం సంభవించింది

జాగియో బాగాంటువాసే పట్టణంలో 8 సెకండ్ల సేపు భూమి కంపించింది నష్టం వివరాలు తెలియలేదు. (ఎ. పి.)

కెన్నెడి సూచనకు పెకింగ్ తిరస్కృతి

:(O):

క్విమాయ్ సమీపంలో కనీవినీ ఎరుగనంతగా చైనా శతఘ్ని బలప్రదర్శన

టోక్యో, జూన్ 30

గత పదమూడు ఏళ్ళలో ఎన్నడూ లేనంతగా నేషనలిస్ట్ క్విమోయ్ దీవికి కనుచూపు మేరలో నిరవ్యంగా శతఘ్ని కాల్పులు జరిపిన మీదట ఫార్మోజాలో ఉభయులు బలప్రయోగం విసర్జించాలంటూ అధ్యక్షుడు కెన్నెడీ చేసిన సూచనను కమ్యూనిస్టుచైనా నేడు తిరస్కరించింది.

తమ భూభాగమైన తైవాన్ (ఫార్మోజా) కు విముక్తి కలిగించడానికి చైనా ప్రజలు తమ హక్కును విసర్జించాలని కెన్నెడి సూచన అభిప్రాయమైనట్లు న్యూ చైనా వార్తాసంస్థ అభివర్ణించింది.

తొలుత అధ్యక్షుడు ఐసెన్ హోవర్ ప్రతిపాదించిన యుద్ధ విరమణ ఒప్పందాన్ని కమ్యూనిస్టుచైనా పదేపదే తిరస్కరించింది. ఫార్మోజా సమస్య తమ తరంగిక వ్యవహారమనీ, చాంగ్ కై షేక్ కు వ్యతిరేకంగా చర్య తీసుకోడం అంతర్జాతీయ ఒడంబడికలు తమను కట్టడి చేయజాలవని కమ్యూనిస్టులు ప్రకటిస్తున్నారు.

ఈ పరిస్థితి మార్పు చెందలేదని వార్తా సంస్థ స్పష్టంగా పేర్కొనింది. గత బుధవారంనాడు కెన్నెడి విలేకరుల గోష్ఠిలో చేసిన ప్రకటన "అమెరికా సామ్రాజ్యవాదంలో పరిణామ క్రమంలో ఎత్తుగడకు నిదర్శనమని" పెకింగ్ పత్రికలు పేర్కొనినట్లు వార్తాసంస్థ తెలియచేసింది. (ఎ పి)

పత్రికా ప్రతినిధులకు స్పీకర్ విందు

హైదరాబాదు, జూన్ 30

రాష్ట్రం లోపలా బయటా ఉండే పత్రికలకు శాసన సభా వార్తలందించే స్థానిక పత్రికా ప్రతినిధులకు స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు తమ నివాసం శాసన సభా భవనానికి దగ్గరగా ఉండే పత్రిక బయలులో విందు చేశారు

కార్యదర్శి శ్రీ బి. వి. చౌదరి చీఫ్ ఎడిటర్ శ్రీ యం. కె. శాస్త్రి మొదలు కార్యదర్శి యం. ఎస్ నాయుడు వరకు ఇతర అధికారులు కూడ దీనిలో పాల్గొన్నారు.

తమ నిధి నిధి [redacted] తీ కలుల కేవలం ఆర్భాటాలు కలుగుతున్నవో స్పీకర్ తెలుసుకోగోరారు. పత్రికా ప్రతినిధులకు శాసనసభ ఉన్నదాన్ని పాలకుల్యాలను గూర్చి స్పీకర్ కు తెలియ చేశారు. సామరస్య పూర్వక వాతావరణంలో సంప్రదింపులు జరిగాయి. (ఏ. ఎస్. ఎస్.)

లెక్కలు సమర్పించని కారణంగా అనర్హత విధింపు

ఎలెక్షన్ కమిషన్ ప్రకటన

హైదరాబాద్ జూలై 1

గత ఎన్నికల్లో పోటీచేసి ఎలెక్షన్ ఖర్చుల వివరాల నందజేయని కారణంగా శ్రీయుతులు కే. మాలారెడ్డి (రాజంపేట) ఐ. కె. మోహనస్వామి (వరంగల్) కే. రంగారావు (తిరువరం) అనర్హులుగా పరిగణించబడ్డారని ఎలెక్షన్ కమిషన్ నేడు ప్రకటించింది. (ఏ ఎన్ ఎస్)

మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమీషనర్‌గా శ్రీవాసుదేవన్

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు జూన్ 30

ఇటీవలి వరకు విశాఖపట్టణం మున్సిపల్ కమీషనర్ గా ఉన్న శ్రీ పి. యస్. వాసుదేవన్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాదు విభాగానికి అదనపు కమీషనర్ గా పదవీ స్వీకారం చేశారు.

శాఖాపరమైన అదనపు కమీషనర్ శ్రీ శాకూర్ లాల్ నుండి వీరు పదవి స్వీకరించారు

దాదాపు పాతిక సంవత్సరాల క్రితం స్థానికి పరివాలనశాఖలో ప్రవేశించిన శ్రీ వాసుదేవన్ ఇప్పటి వరకు అనేక పదవులను అలంకరించారు వీరు వివిధ స్థాయిల పురపాలక సంఘాలకు ప్రత్యేక కోర్యోగిగాను కమీషనర్ గాను. జిల్లా బోర్డు ప్రత్యేకోద్యోగులకు ఎర్పనల్ అసిస్టెంట్ గాను స్థానిక పరిపాలన శాఖ ఇనస్పెక్టర్ జనరల్ కు పర్సనల్ అసిస్టెంట్ పని గానుచేశారు. ప్రభుత్వం ఇతని అనుభవాన్నంతా దృష్టియందుంచు కొని అసంతృప్తికర గా ఉన్న జిల్లా బోర్డుల ఆర్థిక పరిస్థితులను గురించి నివారణ బంపటానికి ప్రత్యేకాధికారిగా నియమించింది.

జిల్లాబోర్డుల ఖర్చులను తగ్గించే విషయం. ఆదాయాన్ని పెంపొందించే విషయంలో వారు గేసిన అనేక సూచనలను కూడా ప్రభుత్వం ఆమోదించి అతరణలో పెట్టింది.

పంచాంగం

సోమవారం

2-7-1962

శ్రీ శుభకృతు సం॥ర ఆషాఢ శుద్ధ పాడ్యమి తెల్లవారు జాము న 5-26 వరకు అతుర్ద వగలు 12-10 వరకు. వర్జ్యం రాత్రి 18-38 మొదలు 2-18 వరకు.

వ్యాపారస్తులకు:- వైరుడి బంగారాలు నిలకడ. ప్రత్తి నూలు తేత, నూనెలు మందకొడి మిరియాలు తేజి. ధాన్యాలు అవరాలు మార్పులుండవు

రైతులకు:- మామూలు వైపందిక కార్యాలు చూచు కొనుట మంచిది

మానవ ప్రేరంతములకు ప్రతికూలము.

మంచిచెడ్డలు:- ప్రయాణాలకు ఉద్యోగ వ్యాపారాలకు. లలిత కళలకు అధికారులను కలుసు కొనుటకు. డబ్బు లావాదేవీలకు, కోర్టు పనులకు జాబులు వ్రాయుటకు, నూతన పరిచయాలకు. సంఘ కార్యాలకు స్పెక్యు లేషన్ కు అనుకూలము విషఘంటు భయము కల్గు అవకాశము లున్నవి.

అదృష్ట సంఖ్యలు. 2-8-8

ఇరాన్ రాజు పాకిస్తాన్ ఆగమనం

సమీక్షణ ఒడంబడికపై సంప్రదింపులు జరిపే అవకాశం

రావల్పిండి జూలై 1

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సంప్రదింపులు జరిపే నిమిత్తం ఇరాన్ రాజు టిహరాన్ నుంచి నిన్న ఇక్కడకు వచ్చారు.

ముర్రీవద్ద జరిగే ఈ సంప్రదింపులకు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి పైతాంహాజరు కారు.

ఇరాన్ రాజు పాకిస్తాన్ సందర్శించడం ఇది రెండవ పర్యాయం.

చక్ లాలా సైనిక విమానాశ్రయం వద్ద ఇరాన్ రాజుకు అయూబ్ స్వాగతమిచ్చారు. అక్కడినుంచి నేరుగా ముర్రీ వెళ్ళారు

అకస్మాత్తుగా రెండు రోజుల క్రితం ప్రకటితమైన ఇరాన్ రాజు పర్యటనను అతిరహస్యంగా ఉంచారు.

ఉభయ దేశాలకూ సభ్యత్వం కల సెంటో నిర్వీర్యమైన కారణంగా దీని నుంచి కూటమి విడిపోయి సమీక్షా రక్షణ ఒడంబడిక చేయకోసే విషయంపై వీరు చర్చిస్తారని తెలుస్తున్నది ఇది పాక్ ఆఫ్ సిస్తాన్ వివాదంలో మధ్యవర్తిత్వం నెరపడానికి ఇరాన్ రాజు తన ఆకాంక్షను వెల్లడిస్తారని కూడా మరికొన్ని వార్తలవల్ల తెలుస్తున్నది.

వీరుభయులు నేడు ముర్రీవద్దచర్చలు జరిపి సోమవారంనాడు బాటి యాగలి వెళ్తారు.

ఇరాన్ రాజు రావల్పిండి నుంచి మంగళవారం సాయంత్రం బయలుదేరి టిహరాన్ వెళ్తారు

[పి. టి. ఐ.]

చౌకధరడిపోల ఏర్పాటు

రెవెన్యూబోర్డుకు అధికారం

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు జూన్ 30

జిల్లాలలో అవసర మగుగొన్ని చోట్ల 20 వేలవరకు చౌకధర డిపోలను నెలకొల్పడానికి రెవెన్యూ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం అధికార మిచ్చింది

వస్తువుల ధరలు అధికమైన కారణంగా చౌకధర డిపోలను ఇంకేమైనా నెలకొల్పుతున్నారా అని అసెంబ్లీలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి. విశ్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామ రెడ్డి నిన్న పై విధంగా సమాధానమిచ్చారు.

1871 ఫసలీలో అనావృష్టి సంభవించిన కారణంగా విశాఖపట్నం జిల్లాలో భూమి శిస్తును బకాయిలను వసూలుచేసే కార్యక్రమాన్ని నవంబరు ఆఖరి వరకు వాయిదా వేయ వలసిన దిగా ఉత్తర్వులు జారీ చేసినట్టు శ్రీ కె. గోవిందరావు [పి. డి. యల్. యఫ్.] ప్రశ్నకు రెవెన్యూమంత్రి శ్రీ యన్ రామచంద్రారెడ్డి సమాధానమిచ్చారు.

అనంతపూర్ జిల్లా లో వి అనావృష్టికి గురైన ప్రాంతాలలో కూడా బకాయిల వసూళ్ళ కార్యక్రమాన్ని నిలుపుదల చేయ డం జరిగిన దని మొత్తం 900 గ్రామాలలోనూ 800 గ్రామాలలో ఈ కార్యక్రమం నిలుపుదల జరిగినదని అనుబంద ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.



ఇటీవల భూటాన్ వెళ్లే దారిలో బ్రహ్మపుత్రనదిని దాటుచున్నప్పుడు శ్రీ గాల్‌బ్రేత్ లాంచీని నడుప ప్రయత్నిస్తున్నారు.

ప్రపంచప్రఖ్యాతఆర్థిక వేత్తగాల్ బ్రేత్

జాన్ కెనెత్ గాల్ బ్రేత్ ప్రపంచ ప్రఖ్యాతిగల ఆర్థిక శాస్త్రవేత్త. 1949 నుంచి హార్వర్డు యూనివర్సిటీ ఆర్థిక శాస్త్రాధ్యక్షుడుగా ఉన్నారు. ఆయన ఆర్థిక సిద్ధాంతాలు అదర్శవాదాలు కాదు అమెరికన్ క్యాపిటలిజం మీద చదువరులలో ఆలోచనలు రేకెత్తించి అనేక పుస్తకాలు వ్రాశారు అమెరికన్ జీవిత రంగంలో రాజకీయ ఆర్థిక వ్యవస్థలు ఒక దానిమీద మరొకదాని ప్రభావం ఎంతగా కలిగి ఉన్నది ఆయన చూస్తాడనటానికి ఆయన గ్రంథాలు సాక్ష్యం. రెండవ ప్రపంచ యుద్ధకాలంలోనూ ఆ తరువాత శ్రీ గాల్ బ్రేత్ అనేక ముఖ్య ప్రభుత్వ పదవులు నిర్వహించారు. కాలకాలంగా రాజకీయ వ్యవహారాలలో చురుకుగా పాల్గొంటూ వచ్చారు. ఇటీవల ఇండియా పాకిస్తాన్ సింహళ ప్రభుత్వాలకు ఆర్థిక విషయాల సలహాదారుగా ఆయన వ్యవహరించారు

శ్రీ గాల్ బ్రేత్ 1908లో కెనడాలో అంగారియోలో జన్మించారు 1931లో అమెరికా వచ్చారు అంటారియో వ్యవసాయ కళాశాలలో పట్టభద్రుడై కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంనుంచి ఎం ఎస్ డిగ్రి పి. హెచ్. డి డిగ్రీ సంపాదించారు

శ్రీ గాల్ బ్రేత్ 1934 నుంచి 1939 వరకు హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ట్యూటర్ గాను ఇన్‌స్ట్రక్టర్ గానూ పని చేశారు కేంబ్రిడ్జి ఇంగ్లండు యూనివర్సిటీలో చదివి 1937లో సోషల్ సైన్సు రీసర్చి ఫెలోయినారు 1939లో ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో సహాయ అధ్యాయులుగా చేరి ఒక సంవత్సరం తరువాత మానివేసి ప్రభుత్వోద్యోగంలో చేరారు

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో శ్రీ గాల్ బ్రేత్ ధరల అదుపు శాఖలో డిప్యూటి ఎడ్మినిస్ట్రేటర్ గానిచి చేశారు ఆ తరువాత అమెరికన్ కాస్టిటిక్ బాంబింగ్ సర్వే డైరెక్టరుగా ఉండి జర్మని జపాను దేశాల అయుధోత్పత్తి కేంద్రాల మీద మిత్ర రాజ్యాల విమాన దాడుల ప్రభావాలను ఫలితాలను పరిశీలించారు. యుద్ధానంతరం అమెరికా విదేశాంగ శాఖలో ఆర్థిక భద్రతా విధాన కార్యాలయాధిపతిగా పని చేశారు. ఈ హోదాలో ఆయన నాడు యుద్ధంలో ఓడిపోయిన దేశాల ఆర్థిక వ్యవహారాలు చూచేవారు యుద్ధకాలం దేశానికి ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తుగా "మెడల్ ఆఫ్ ఫ్రీడమ్" ప్రెసిడెంట్సు సర్టిఫికేట్ ఆఫ్ మెరిట్" పతకాలు శ్రీ గాల్ బ్రేత్ కు బహూకరించి సత్కరించారు

దాదాపు పదేళ్ళనాడు జాన్ కెనెత్ గాల్ బ్రేత్ హార్వర్డు విశ్వవిద్యాలయ ఆర్థిక శాస్త్రశాఖలో ఆర్థికాభివృద్ధి గురించి పాఠాలుచెప్పే కార్యక్రమాన్ని స్వయంగా ప్రతిపాదించి ప్రారంభించారు. ఆ సెమినార్ కి అప్పటి నుంచి ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికా దేశాల విద్యార్థులు ఎంతోమంది వచ్చి పాల్గొంటున్నారు

ఇండియా పట్ల ఆసక్తి

శ్రీ గాల్ బ్రేత్ 1956లో మొదటి సారి ఇండియావచ్చి వెళ్లారు. రెండవ పంచవర్షీ ప్రణాళిక ప్రారంభ కాలంలో ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ ఆహ్వానంపై వచ్చిన అమెరికన్ అధ్యాపకుల బృందంలో ఒకరుగా అప్పుడు వచ్చి కొన్ని నెలలు ఉండి వెళ్ళారు.

మళ్ళీ1959లో సింహళం వెళ్లుతూనూ అక్కడినుంచి స్వదేశానికి తిరిగి వెళ్లుతూ ఇండియాలో కొన్ని వారాల పాటు ఉన్నారు ఈసారి వచ్చినప్పుడు రూర్కెలా సిదితర ఉక్కుకర్మాగారాలు పనిచేసే తీరును పరిశీలించారు. కామన్ వివిధ ఆర్థిక వ్యవస్థలలో యాజమాన్యం గురించి తయారు చేస్తున్న నివేదికకోసం ఆయన ఈ పరిశీలన జరిపారు

ఈ రెండు మూడు సార్లు వచ్చి పరిశీలించి వెళ్ళిన మీదట ఇండియా ప్రభుత్వం కోరిక పై శ్రీ గాల్ బ్రేత్ పారిశ్రామిక యాజమాన్యం, సాధారణ ఆర్థికాభివృద్ధి విషయాలపై కామన్ పరిశీలించినఅంశాలతో ఒక నివేదికతయారు చేసి ఇచ్చారు ఇండియాలో తృతీయ ప్రణాళికను రూపొందిస్తున్న సందర్భంలో ఈ నివేదిక ఆధారంగా చాల చర్చలు సాగినవి

ఇండియా గురించి ఆయన వ్రాసిన వాటిలో 'ఇండియాలో విరుద్ధ ఆర్థిక సిద్ధాంతాలు" వంటి గట్టి రచన మొదలుకొని. "రెండు ప్రపంచాల మధ్య ఇండియా" అన్న కులాసా రచనవరకూ కలవు వీటిలో మొదటి వ్యాసం 1958 జూలై నెల 'ఫారిన్ ఎఫేర్స్' త్రిమాస పత్రికలో వచ్చింది రెండవది 1957 మే 16 'రిపోర్టు' పాక్ పత్రికలో వెలువడింది.

ఈ 'రిపోర్టు' వ్యాసం ఆర్ ప్రేవల్ జాబ్సాలా వ్రాసిన"ది నేచర్ ఆఫ్ పావర్టీ" అనే పుస్తక సమీక్ష ఇందులో శ్రీ గాల్ బ్రేత్ ఇట్లా వ్రాశారు.

ఇందులో పాత కొత్తల మధ్య జరుగుతున్న సంఘర్షణ అసమానమైందేమీ కాదు శ్రీ మతి జాబ్సాలా చెబుతున్నట్టు పాత సమాజం గొప్ప శక్తి సామర్థ్యాలు గలది అయితే సవాలుయొక్క బలాన్ని ఈ పుస్తకం స్పష్టంగా చూపడుతున్నది"

"ఫారిన్ ఎఫేర్స్" పత్రిక వ్యాసంలో "అమెరికన్లు అటు ఇండియన్ ఆర్థిక వ్యవస్థగాని ఇటు మనదాన్ని గాని అర్థం చేసుకోనకపోవటంవల్లనేఇండియా ఆర్థిక ప్రణాళికలు అమెరికన్లకు తికమక కల్గిస్తున్నవి" అని శ్రీ గాల్ బ్రేత్ వ్రాశారు.

'స్వేచ్ఛా వ్యాపార సిద్ధాంతం మన కిట్లానో సోషలిజం సిద్ధాంతాలు ఇండియాకు అనే" నని అయిన అంటారు. నిజానికి "పరిధంగా చూచినాఇండియా ఆర్థికవ్యవస్థ పబ్లిక్ రంగానికిఅమెరికా ఆర్థికవ్యవస్థ కంటేఎక్కువ తగిఉండదు"

ఇండియన్ మార్క్సిస్టులు పాశ్చాత్యఆర్థిక సిద్ధాంతాలను ఒరవడిగా పెటుకోవాలనుకునే "ఇండియన్ ఆర్థిక రంగ నాయకులనేక మంది" ఆయా సిద్ధాంతాలను ఇండియా ఆర్థిక రంగానికి అనువర్తింప చేసి చూడటానికి ప్రయత్నించ లేదని శ్రీ గాల్ బ్రేత్ వ్రాశారు

"ఫలితంగా ఇండియాలో బోధించే తర్కించుకొనే అనేక ఆర్థిక సిద్ధాంతాలకు ఇండియా ఆర్థిక సమస్యలకూ సంబంధం లేకుండా ఉంటున్నది. నిజానికి ఇండియాలో చర్చిస్తున్న కొన్ని. ఇంకా పరిశుద్ధమైన సిద్ధాంత సమూహాలు అని పట్టిన పాశ్చాత్య వ్యవస్థలకే సరిపడనివి" అన్నారాయన.

"అభివృద్ధి చెంది ఉన్న దేశాలమంచి ఆసియా దేశాలు నేర్చుకోవలసిందేమీ లేదనను. అయితే ఈ నేర్చుకోవలసిన పాఠాలు ఏ ఒక్క సమగ్ర సిద్ధాంతంలో సూపూర్తిగా కనపడవు ఇటు పాశ్చాత్య కాపిటలిజమూ అటు సోవియట్ కమ్యూనిజమూ-ఈ రెండిటికి ఈ మాట వర్తిస్తుంది. ఈ సంగతి ఈ పాఠాలు ముందుగా ఎవరైతే నేర్చుకొంటారో వారే ఆసియాలో ఉత్తములు వారే ఆసియాకు ఉత్తమ మిత్రులు" అంటారాయన.

శ్రీ గాల్ బ్రేత్ 1948 నుంచి 1948 వరకు పాక్యూస్ పత్రిక ఎడిటర్ బోర్డు లో సభ్యుడుగా ఉన్నారు ఈ కాలంలో ఈయన ప్రాతలు మరచి పోరానంత సరళ శైలిని స్పష్టంచినవి ఈయన ఆర్థిక రచనలలో వ్యంగ్య ధోరణి ఉంటుంది. అమెరికన్ ఆర్థిక వ్యవస్థ గురించి ఆయన వ్రాసిన గ్రంథాలలో "ది గ్రేట్ క్రాష్ 1929" "అమెరికన్ కాపిటలిజం" "ది ఎఫ్లుయంట్ సొసైటీ" "ది లిబరల్ అవర్" వంటివి ఉన్నవి ఈ చివరి రెండు గ్రంథాలు విదేశాలలో చేమి అమెరికాలోనేమి చాల పేరులోకి వచ్చినవి.

అరవ వ్యవధలో ఇక్కడికి వెళ్లి నప్పుడు దానికి విరుగుడు కార్యక్రమాలు కూడా సృష్టి అవుతుంటవి అనే సిద్ధాంతాన్ని నిరూపించి అమెరికన్ "క్యాపిటలిజం" గ్రంథం 1951లో వెలువడింది హూటన్ మిఫ్లిన సంస్థ ప్రచురించిన ఈ పుస్తకం 25000 కు పైగా ప్రతులు అమ్ముడు పోయింది. 1956 లో దీనిని గ్రంథకర్త నవరించారు. నేడు గొప్ప పేరులో ఉన్న ఆధునిక ఆర్థిక గ్రంథాలలో ఇదొకటి

"ది గ్రెట్ క్రాష్ 1929" పుస్తకాన్ని అనేకమంది విమర్శకులు ఆమోదించారు. 1929 మాంద్యానికిముందున్న పరిస్థితులను ఈ గ్రంథ-లో గాల్ బ్రేత్ అతి వ్యంగంగా వర్ణిస్తారు.

1958 లో ప్రచురణ అయిన "ది ఎఫ్లుయంట్ సొసైటీ" మీద అమెరికాలోను ఇతర దేశాలలోనుబహుచర్చలు జరిపారు ఇందులో ఆయన సనాతన సిద్ధాంతాన్ని అనుసరించక ఇకమీద "ఉత్పత్తులు అత్యవసరం" అనుకోవసరం లేదు దశకు అమెరికన్ ఆర్థిక వ్యవస్థ చేసుకొన్నదని ఆయన వాదించారు.

అమెరికాలో ఉత్పత్తి హెచ్చివ కొలదీ అందులో కాలభాగం కృత్రిమ అవసరాలు తీర్చుకొనటానికి ఉపయోగించుకొనబడుతున్నదని. ఈ కృత్రిమ అవసరాలలో కాలభాగం వ్యాపార ప్రకటనలు చూస్తుండటంవల్ల కలిగేవి అని అంటారాయన. అందరి ఉద్యోగాలను కాపాడడానికి పరిష్కారమార్గంగా పబ్లిక్ సర్వీసులలో వ్యయాన్ని పెంచాలన్నారాయన. అలాచేస్తే ప్రజల వాస్తవిక అవసరాలు తీర్చుకొనటానికి ఉపయోగ పడుతుందని, దీర్ఘ కాలంలో ప్రజలు ఇతోధిక ఆరోగ్య ఆనందాలు కలిగి విజ్ఞానవంతులు కావటానికి ఇందువల్ల దోహదం జరుగుతుందని ఆయన వాదం

ఈ సిద్ధాంతాన్ని ఆయన ఎత్తి పొడుపులతో చమత్కారంగా వ్యాఖ్యాపాకంగా వివరించిన తీరు చూసి ఒక సాహిత్యం విమర్శకుడు ఆయన్ను "అమోఘ ప్రజ్ఞావంతుడు" అని వర్ణించాడు

ఆయన ఇటీవలే వ్రాసిన గ్రంథం "ది లిబరల్ అవర్" ఉపన్యాసాలు వ్యాసాలు చేర్చి ఈ పుస్తకం కూర్చబడింది. ఇందులో రష్యాతో శాంతియుత పోటీ, హెచ్చి పోర్టు పాఠశాలలు ఆర్థిక మాంద్యాలు వంటి అనేక విషయాల మీద రచనలున్నవి.

ఈ పుస్తకంలోకూడా అమెరికాలో పబ్లిక్ రంగంలో వ్యయాన్ని ఎక్కువ జేయాలన్న తన సిద్ధాంతాన్ని వివరించాడు అనవరం వ్యయంనుంచి విద్యా బోధన శిక్షణ వంటి రంగాలకు అధనాన్ని మళ్లించగల పన్నుల విధానం ద్వారా ఇందుకు కావలసిన ధనాన్ని సేకరించవచ్చు నంటారాయన ఇవిగాక ఆయన ఇంకా అనేక పాండిత్య పూరిత వ్యాసాలు విశ్వవిద్యాలయ పత్రికలకు వ్రాశారు

మళ్ళీ హార్వర్డు

శ్రీ గాల్ బ్రేత్ 1949 లో మళ్ళీ హార్వర్డు విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రాచార్యత్వం స్వీకరించారు ఈ కాలంలో కూడా ఆయన పేరు జాతీయ అంతర్జాతీయ రంగాలలో బాగా పెరుగుతూ వచ్చింది. ఈ రోజుల్లో ఈయన వద్దకు ప్రసిద్ధ ఆర్థిక వేత్తలు గొప్ప నాయకులు ఎందరో వచ్చి ఆర్థిక విషయాలపై సలహా సంప్రతింపులుజేసి వెళ్లుతుండేవారు. ఇంకా పేరుబడ్డ లాయర్లు విద్యావేత్తలు రచయితలు కూడా వస్తూండేవారు ఆ రోజుల్లో ఈయన గదిలో నయాపైసా విధాన వివరణ పత్రాలే 1956లో ఎడ్లాయ్ స్టీవెన్సన్ ప్రెసిడెంటు పదవికి పోటీ చేసినప్పుడు డెమొక్రాటిక్ పార్టి ప్రచారానికి ప్రాతిపదిక అయినవి

కెనెడీ ఆర్థిక సలహాదారు

ఇక్కడ చర్చలు జరిపిన బృందమే ఆ తరువాత డెమొక్రాటిక్ పార్టి ఎడ్మయిజరీ కౌన్సిలుగా రూపొందింది అప్పట్లో కెనెడీగా ఉన్న జాన్ కెన్నెడి 1959లో ఈబృందంలో చేరారు ప్రెసిడెంట్ కెనెడీఎన్నికల సందర్భంలో కూడా ఈ బృందం రూపొందించిన సూత్రాలే పార్టి ఎన్నికల ప్రచారానికి ఆధారమైనవి.

ఆ తరువాత శ్రీ కెన్నెడి గురించి ప్రొఫెసర్ గాల్ బ్రేత్ ఇట్లా అన్నారు! "ఇంతలోతు ప్రశ్నలడిగి ఫలితాలను నిర్ణయాలను చేయటంలో ఇంతసమర్థంగా వినియోగించు కొనగల వారు చాలా అరుదు"

లాస్ ఏంజలిస్‌లో జరిగిన డెమొక్రాటిక్ పార్టీ జాతీయ కన్వెన్షన్‌లో ప్రెసిడెంటు పదవికి శ్రీ జాన్ ఎఫ్. కెన్నెడి అభ్యర్థిత్వాన్ని మొదటి నుంచి బలపరుస్తూన్న వారిలో శ్రీ గాల్ బ్రేత్ ఒకరు. ఈ కన్వెన్షన్ లోనే శ్రీ కెన్నెడీని పార్టి అభ్యర్థిగా ఎన్నుకొన్నారు.

ఎన్నికల కాలంలో శ్రీ గాల్ బ్రేత్ శ్రీ కెన్నెడీకి ఆర్థిక సలహాదారుగా పని చేశారు. ప్రచారంలో కూడా పాల్గొన్నారాయన. గాల్ బ్రేత్ దంపతులకు కేంబ్రిడ్జి (మేసచుసెట్సు) లో సొంత ఇల్లు ఉన్నది. వీరికి ముగ్గురు సంతానం.

ఆయనకు మంచుమీదఆడేస్కియింగ్ అటు ఆటలే ఇష్టం. విశ్రాంతి దొరికినప్పుడు కుటుంబంతో సహా వెళ్ళి, దక్షిణ వెర్మాంట్ లో ఉన్న సొంతవీడు పొలంలో గడిపివారావటం శ్రీగాల్ బ్రేత్ వరకా.

రష్యాలో వ్యవసాయ విజయాలు

మాస్కో, జులై 1

సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ 1962 మార్చి ప్లీనరీ సమావేశం యోర్పాటు చేసిన ప్రాంతీయ ఉత్పత్తి డైరెక్టరేట్లు అద్భుతంగా పనిచేస్తున్నాయని సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ అధ్యక్షవర్గ సభ్యుడు గెన్నెడీ వోరొనోవ్ ఇటీవల తెలియ చేసారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటి రష్యన్ సమాఖ్య బ్యూరో ప్రథమ ఉపాధ్యక్షుడయిన గెన్నెడీ వోరొనోవ్ ప్రాంతీయ ఉత్పత్తి డైరెక్టరేట్ల అధికారుల మహాసభలో యీ విషయాన్ని తెలియజేశారు మహాసభలో 1600 మంది పాల్గొన్నారు

రష్యన్ సమాఖ్యలో వ్యవసాయ శాఖ నిర్వహణకు సంబంధించిన యేర్పాట్లన్నీ పూర్తయ్యాయని వోరొనోవ్ ప్రకటించారు. కొత్త వ్యవసాయ శాఖలకు సంబంధించిన పథకాలు సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ మార్చి ప్లీనరీ సమావేశం నిర్ణయాలు కామ్రేడ్ నికితా క్రుశ్చేవ్ సూచనలు యెంతటి సరైనవో స్పష్టం చేస్తున్నాయని వోరొనోవ్ అన్నారు.

రష్యన్ సమాఖ్యలోని సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు పోయిన తడవకంటే లాభదాయకంగా నిత్యపాటుడు పనిని పూర్తి చేసాయి. పదంతకాలపువంట 69 9 మిలియన్ హెక్టర్ల భూమిలో అనగా గత సంవత్సరం కంటే 8.8 మిలియన్ హెక్టర్లు యెగువ భూమిలో పేయబడింది కాబాబు 9 మిలియన్ హెక్టర్ల భూమిలో ధాన్యం 7 మిలియన్ హెక్టర్ల భూమిలో మొక్కజొన్న ఒకమిలియన్ హెక్టర్ల భూమిలో పంచదార దుంపయెక్కువగా వేయబడ్డాయి.

ప్రతి వ్యవసాయ క్షేత్రంలోనూ పశుపోషణ అభివృద్ధికి చక్కని పరిస్థితులు కల్పించ బడ్డాయని వోరొనోవ్ తెలియ జేసారు.

కమ్యూనిస్టులప్రదర్శనలు

భోపాల్, జూలై 1

రైల్వే కార్మికులు హెచ్చింపునకు నిరసనగా కమ్యూనిస్టులు నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్న కారణంగా భోపాల్ లో 11 మందిని నిర్బంధించారు. స్టాటీ ఫారాలపై పెక్కు పరవళాలను విరజిమ్మారు.

భోపాల్ రైల్వే స్టేషన్ వద్ద స్థానిక జన సంఘ సంస్థకూడా నిరసన ప్రదర్శనలు జరిపింది.

ముందుగా ప్రకటితమైన పార్టీ కార్యక్రమాన్ని అనుసరించి జనసంఘం కార్యకర్తలు గత అర్ధరాత్రి మంచే రైల్వే కార్మికుల హెచ్చింపునకు నిరసనగా నినాదాలు చేస్తూ ప్రదర్శనలు ప్రారంభించారు. (పి. టి. ఐ.)

ఇండియా పైఖరి పాకిస్తాన్‌కు అర్థం కావడం లేదట!

:(O):

అయూబ్ ఖాన్ వింత ధోరణి

రావల్పిండి జూలై 1

తాము సతతం భారత దేశంతో స్నేహసంబంధాలను ఏర్పరచుకోడానికి కృషి చేస్తున్నప్పటికీ భారత ప్రధాని నెహ్రూగారి రక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ మమ్మల్ని ప్రథమ శత్రువుగా పరిగణిస్తున్నారని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ మొహమ్మద్ అయూబ్ ఖాన్ వేడికొడ అన్నారు.

"నైపామీద మామీద ఉపయోగించడానికి రష్యా నుంచి ఆయుధ సామగ్రి సంపాదించటానికి రష్యాను సంతోషపరచటానికి కావల్సు వారీ విధానాన్ని అనుసరిస్తున్నది మాకు మాత్రం అదేమి విధానమో అర్థం కాకుండా వున్నది." అన్నారాయన.

కాశ్మీర్ సమస్య గురించి మాట్లాడుతూ "కాశ్మీర్ సమస్య పరిష్కార మయ్యేంత వరకు పోలాటాన్ని విరమించేదిలేదు. కాశ్మీర్ సమస్య పరిష్కారమయ్యే రోజు తప్పకుండా వస్తుంది సహేతుకంగా ఆలోచించే ప్రముఖులు భారతదేశంలోఉన్నవారున్నారు ఆ విషయమై మాకు సంశయంలేదు" అని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పాకిస్తాన్‌లో సీటో సెంటోకూటముల సభ్యత్వం ప్రయోజకత్వం విషయంలో చాలా మందికి అనుమానాలున్నాయి. కాని విదేశాంగ శాఖ మంత్రి మొహమ్మదాలీ అంతర్జాతీయ ఒడంబడికలకు కట్టుబడి వుంటుందని గత బుధవారం నాడు చేసిన ప్రకటనను నేను సమర్థిస్తున్నాను."

"కొన్ని పత్రికలుస్వతంత్రవిధానాన్ని అవలంబించాలంటున్నాయి. స్వతంత్ర విధానమంటే సమిటోగా కాకు తెలియదు. స్వతంత్ర విధాన మనటే దేశహితానికి అనుకూలంగా ఉండటమైతే మనది స్వతంత్రవిధాన మన్నమాటే. జాగ్రత్తా రహితంగా ప్రవర్తించటాన్ని స్వతంత్ర విధాన మనటే నేను దాన్ని స్వతంత్ర విధానమనను, మూర్ఖవిధానమంటాను".

"కొన్ని పత్రికలు సంపాదకీయాల్లో సూచించిన ప్రకారం పెకింగ్ ప్రభుత్వంతో మైత్రి పథకాలు లేక పోలేదు."

నైపా కాశ్మీర్ సరిహద్దు సంప్రదింపులు మైత్రి సంధిలేక నిర్బంధ ఒడంబడికకు దారి తీయవచ్చునా అని అడుగగా పాక్, చైనా సంబంధాలు ఏ రూపం దాలుస్తాయో చెప్పేటి దేవ్వలేనన్నారు అయూబ్ ఖాన్.

పాక్-చైనా మైత్రికి పంది అవకాశాలు మృగ్యమైపోయినాయన్న వార్తలను నిరాధారమని ఆయన ఖండించారు.

అమెరికా మాజీ పాలక వర్గం, ప్రస్తుత పాలక వర్గంకూడా తటస్థ విధానాన్నే ఎ

రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున వివేకానందుని శతజయంతి

—:(O):—

విద్యామంత్రి శ్రీ పి.వి.జి.రాజు అధ్యక్షతన ఉత్సవాల నిర్వాహక సంఘం ఏర్పాటు

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు జూలై 1

1963 జనవరి నుంచి 1964 జనవరి వరకు రాష్ట్రవ్యాప్తంగా స్వామి వివేకానందుని శతజయంతి ఉత్సవాలను భారీ ఎత్తున జరుపుతారు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షతన నేడు మహబూబ్ కాలేజీలో జరిగిన పౌర ప్రముఖుల సభలో ఈ నిర్ణయం గైకొన్నారు.

శతజయంతి ఉత్సవ కార్యక్రమాలను జనవరి సమగ్రంగా రూపొందించటం జరుగుతుంది.

భారీ ఎత్తున జంటనగరాలలోను, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోను ఈ ఉత్సవాలను జరుపుతారు.

డాక్టర్ జి. యస్. మెల్కోటే కార్యదర్శిగాను; డాక్టర్ ఆర్. కె. తంబాగారు; శ్రీ వి.వి. అయ్యర్ సంయుక్త కార్యదర్శులుగాను వివేకానంద శతజయంతి నిర్వహణ సాధారణసంఘం కార్యవర్గాలను నేటి సమావేశం ఎన్నుకొన్నది.

శ్రీ పి. వి. జి. రాజు కార్య నిర్వాహక వర్గానికి అధ్యక్షులు గవర్నర్ శ్రీ సజార్, మాజీ ముఖ్యమంత్రి వంజీ వెయ్యి పార్లమెంటు సభ్యుడు డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు పోషకులు.

స్వామి శతరూపానందజీ నిలిచులను స్వాగతం చెప్పారు. అటవీ శాఖామంత్రి శ్రీ వళ్ళంకొండ రావు పరంగించారు.

'హోదాలూ, జీతాలూ ఏవైనా అంతా ప్రజాసేవకులే'

—:—

హోసింగ్‌బోర్డు సిబ్బందికి మంత్రి శ్రీ అలపాటి హితవు

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు, జూలై 1

హైదరాబాదు హౌసింగ్ బోర్డు ద్వితీయ వార్షికోత్సవం నేడక్కడ జరిగింది. బోర్డు అధ్యక్షులూ సిబ్బందికీ అధ్యక్షుడూ, కార్యనిర్వాహక వర్గమూ అల్పాహారం విందు చేశారు.

గృహనిర్మాణ పురపాలక శాఖల మంత్రి శ్రీ అలపాటి వెంకటాసయ్య ప్రధాన అతిథిగా ఆహ్వానింపబడ్డారు.

సిబ్బంది సుదేశించి ఉపన్యసిస్తూ, మంత్రి హోదాలూ, జీతాలూ ఏవైనా మనంతా ప్రజాసేవకులమనే భావించి ప్రజా సేవ ప్రధాన కర్తవ్యంగా పనిచేయాలన్నారు.

అంతకుముందు మంత్రికి అతిథులకూ స్వాగతం చెపుతూ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎ రామచంద్రరెడ్డి రాష్ట్రం మొత్తం మీద బోర్డు కార్యకలాపాలు విస్తరించి నందువల్ల క్రిందటి నెలనుంచి దాని బాధ్యతలు పెరిగాయన్నారు.

సిబ్బందికి కృతజ్ఞత తెల్పుతూ, వారి సహకారమే లేకపోతే బోర్డు ఏమీ సాధించలేకపోయేదన్నారు

తర్వాత మేఘారతి అండ్ పార్టీ వారు తమ లలిత సంగీతంతో అతిథుల్ని ఆనంద పెట్టారు

బెర్లిన్ సరిహద్దులో ఇతోధికంగా కటుదిట్టాలు

తూర్పుజర్మని దేశీయాంగమంత్రి ఆదేశం

బెర్లిన్, జూలై 1

బెర్లిన్ నగరాన్ని విభజిస్తున్న కుడ్యాన్ని మరింత దుర్భేద్యంగా చేయవలసిందిగా తూర్పుజర్మనీ దేశీయాంగ మంత్రి నేడు తమ పరివాద్దు రక్షణ దళాలను ఆదేశించారు.

గత ఆగస్టులో ఈ గోడను నిర్మించి నప్పటినుంచి ఇంతవరకు సుమారు ఐదువేలమంది తూర్పు జర్మనీ నుంచి పశ్చిమ బెర్లిన్ లోకి తప్పించుకు వచ్చారు. కనీసం 86మందిని ఇంతవరకు పలాయనం చేస్తుండగా తూర్పుజర్మన్ పోలీసులు కాల్చివేశారు

సరిహద్దు కాపలా దళాలు మరింత అప్రమత్తంగా మెలగాలని దేశీయాంగ మంత్రి కార్లో మాసన్ ఆదేశించారు.

[ఎ పి]

ఫ్రెంచి సైనిక న్యాయస్థాన అధ్యక్షుని ఆత్మహత్య

పారిస్ జూలై 1

ఇటీవలనే ఫ్రెంచి ప్రభుత్వం వెలగొల్పిన సైనిక న్యాయస్థానం అధ్యక్షుడు జనరల్ రేనిలార్నిచాట్ తుపాకీ కాల్పులవల్ల మరణించారు ఆయన ఆత్మహత్య చేసుకొన్నట్టు పోలీసులు ప్రకటించారు.

సమ్మెల నివారణకు నూతన విధానం

పశ్చిమ జర్మన్ వాణిజ్య సంస్థల లాభాలలో కార్మికులకు వాట

బాన్(జాడ్), జూన్ 30

పెట్టుబడి లేకనం అంటే కార్మికులకి ద్రవ్యరూపంలో ఇచ్చే వేతనం గాదు. కష్టపడి అర్జించిన వేతనంలో కొంత భాగం తాము పనిచేస్తున్న ఉత్పత్తి సంస్థకు పెట్టుబడి పెట్టి సంస్థలో వాటా దారు అవుతాడు లేదా ఇతరఉత్పత్తి సంస్థల్లోనైన పెట్టుబడి పెట్టవచ్చునని పశ్చిమ జర్మనీలో ప్రవేశ పెట్టబోతున్న ఈ విధానం అదిలో కొంత వివాదగ్రస్తమైనప్పటికి క్రమంగా ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరుస్తుందని ఆర్థిక వేత్తల అభిప్రాయం.

ప్రస్తుతం పశ్చిమ జర్మనీలో పాంపింగ్ విధానం గూర్చి విస్తృతమైన చర్చలు జరుగుతున్నాయి. చర్చలు సాగుతున్నాయి ప్రస్తుతం జర్మన్ రాజ్యాన్ని పలుచున్న క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ అధికారాలకీయపక్షం పెట్టుబడి వేతనం అనే క్రొత్త ఆర్థిక విధానాన్ని ప్రవేశ పెట్టవలసి యుంచింది. క్రిస్టియన్ డెమాక్రాటిక్ పార్టీకి చెందిన క్రైస్తవ వారాలు కూడా అనగా కేథలిక్ ప్రొటెస్టెంటు కూడా వారి సమ్మతిని తెలియజేయుచూ పెట్టుబడి వేతనంవిధానాన్ని సమర్థించారు. ఈ సాంఘిక పరివర్తనను సమర్థించిన వారిలో యజమానులు, కార్మికులు కూడా ఉన్నారు. పశ్చిమ జర్మని ఆర్థిక వ్యవహారాల మంత్రి డాక్టరు లడింగ్ ఎర్హార్ కార్మిక మంత్రి డాక్టరు తియోడోర్ జాస్ ప్రస్తుతం 'పెట్టుబడివేతన' విధానం ఎలా రూపొందించాలో వివరిస్తున్నారు. వారి ప్రతిపాదనలను పార్లమెంటులో సమర్పించవలసి యున్నది.

'పెట్టుబడి వేతన' విధానం ప్రవేశ పెట్టిన మొదటి సంవత్సరాల్లో కొంత విరోధాన్ని తట్టుకోవల్సి వస్తుంది. దేశంలో ఉన్న రాజకీయ పరిస్థితుల్లో ఈ క్రొత్త ఆర్థిక విధానం రాజకీయ సాంఘిక తర్జన భర్జనలకు దారి తీస్తుంది పెట్టుబడి వేతనం అన్న మాటకున్న అర్థాన్ని బట్టి ద్రవ్య రూపంలో కార్మికునికి ముట్టనివేతన భాగం లేదా జీతంలోని భాగం ఇది తన జయమాని సంస్థలో పెట్టుబడిగా ఉంటుంది. లేదా రాజకీయ తంపేనీలోనైనా పెట్టుబడి పెట్టడానికి వీలుగా పెట్టుబడి నిధిలో కలుపుతారు. ఈ మాతన ఆర్థిక విధాన పర్యవసానంగా కష్టించి పని చేసే ప్రతి కార్మికుడు లాభసాటి ఉత్పత్తి రంగంలో గాని వాణిజ్య రంగంలోగాని పాల్గొన్నదానికి అవకాశం కలుగుతుంది కార్మిక సంఘాలు, ప్రజా స్వామిక సంస్థలు ఇట్టి మార్పుకై ఎదురుచూస్తున్నాయి. ఆర్థిక దృష్యా ఈ మార్పులవల్ల వేతనాలు పెరుగుతాయి.



ప్రాంతీయ వరద నివారణసదస్సుకు రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ గత నెల 28వ తేదీన ప్రారంభోత్సవం జరినప్పటి దృశ్యం.

భూమిశిస్తు హెచ్చింపు బిల్లు:

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో దుమారం

—:(o):—

మాజీ మంత్రి శ్రీ అల్లూరితో సహా పలువురు సభ్యుల నిశిత విమర్శ

హైదరాబాదు జూలై 1

నిన్నటికన్నడ జరిగిన శాసన సభా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పలువురు కాంగ్రెస్ సభ్యులు, ప్రభుత్వం అదనపు శిస్తు విధింపును అమలు పరిచే పక్షంలో కాంగ్రెసు ప్రతిష్టకు భంగకరం కాగల విపత్కర పరిణామాలను గూర్చి తమ తీవ్రమైన ఆందోళనను వ్యక్త పరచినట్లు తెలుస్తోంది

ప్రస్తుతం అయింటి సెల్ట్ కమిటీ పరిశీలనలో వున్న భూమ్యాదాయ అదనపు శిస్తు బిల్లును వ్యతిరేకించడంలో అగ్రగామి మిత్రం వహించిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఈబిల్లు ప్రతిపాదన ఆత్మహత్యా సదృశ్యమైనదనీ వ్యాఖ్యానించినటు తెలుస్తున్నది మంచి చెడు కాలంలో కాంగ్రెసుకు అండగా నిలిచిన రైతాంగం దుర్భర పరిస్థితుల్లో తుందీ బిల్లు అని శ్రీ సత్యనారాయణరాజు అన్నారట.

నేటి పార్టీ సమావేశానికి పార్టీ వాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు

బిటిఎస్ 1932-34 ప్రాంతంలో స్వర్గీయ శ్రీ దండు నారాయణరాజు నాయకత్వంలో బిటిఎస్ ప్రభుత్వం శిస్తును మూడు రూపాయల నుంచి మూడు రూపాల ఎదడాలకు పెంచినప్పుడుగా కాంగ్రెస్ వాదులు అశిస్తు హెచ్చింపువల్ల గ్రామీణ ఆర్థిక పరిస్థితి దెబ్బతిటున్నదన్న కారణంగా పోరాటాన్ని ప్రారంభించిన చారిత్రిక సంఘటనను శ్రీరాజు జ్ఞాపకం చేశారు. కాంగ్రెసువాదులు తమ సంస్థ సృష్టించిన మహోజ్వలమైన ఈ సాంప్రదాయాన్ని ఎలా విస్మరించగలుగుతున్నారో తనకు ఆశ్చర్యాన్ని కలుగజేస్తున్న దన్నారాయన.

శ్రీరాజు ఇంకా ఇలా ప్రసంగించారు శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉండి క్రొత్త పన్నులు పట్టణప్రాంతపు ఆస్తులపైన వేయాలని ఒక తీర్మానాన్ని కాంగ్రెసుసభ ఆమోదించవలెనని. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి కూడా వీరుడిలా నిలిచి రైతు ప్రతికూలచర్యల్ని సాహసోపేతంగా ప్రతిఘటించారు. శ్రీ ఏ. బలరామ రెడ్డికి వివరించి ఆ పక్షిగల జాబితాలైనా వాటి సంబంధించిన ఆఫీసర్ల సమక్షంలో కూర్చొని బిల్లు సమగ్రపరిశీలన జేయవచ్చు.

ఆఖరున పార్టి నాయకుడు శ్రీసంజీవ రెడ్డి చర్చల్ని సమీక్షిస్తూ అదనపు శిస్తు విధింపు అవసరమేనన్న మూలాభిప్రాయంలో భేదంలేదని ఒక హెచ్చింపు రేటు ప్రశ్నమాత్రమే వుంది అని అన్నారు.

పార్టి కార్యదర్శి శ్రీ యం. యస్. లక్ష్మీ పరస్యయ్య పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ నేటి సమావేశంలో ప్రధానంగా భూమి శిస్తుబిల్లుపైన చర్చ జరిగింది. సమావేశంలో ప్రసంగించిన వారిలో శ్రీయుతులు యం. జాగారెడ్డి వెంకటరెడ్డి, కృష్ణమరాజు బహద్దూర్. కె ఓబులరెడి సభ్యులు: శ్రీ జె. బి. ముత్యాలరావు (ఎం పి.) కూడా సమావేశంలో పాల్గొన్నారు అని తెలిపారు

వ్యవసాయ సమస్యల వంటగలక్షణమైన విజ్ఞానం కూడా సర్వవిదితమే రైతు బాంధవులతో నిండివున్న మనమంత్రి మండలి హాజరుగా ఇంతటి అత్యధిక ప్రమాణంలో శిస్తు హెచ్చింపునకు ఎలా పూనుకున్నదో దురూహ్యంగా వుంది.

గత ముప్పై ఏళ్ళుగా భూమిశిస్తు మారకుండా ఆలాగేవుందని ప్రభుత్వం చెప్పటం మంచిదికాదు ప్రభుత్వం తప్పుడు అభిప్రాయాన్ని ప్రకటిస్తున్నది. ప్రస్తుత శిస్తు రేటులో మార్పు రాదు

పాళ్ళు హెచ్చింపు జరుగబోవటం లేదని చెపుతున్న రెవిన్యూ మంత్రితో కూడా మాకు ఏకాభిప్రాయం లేదు

కొత్తపన్నులు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో అని వాగ్రామన్న అభిప్రాయంతో నేను ఏకీభవించటంలేదు. బరువునంతా సమాజంలోని ఒకే వర్గం మైతిన వడచేయటం భావ్యంకాదు డెలాభూముల్లో యకరాలకు ఒకబస్తా వడ్లు సేదర ప్రతిపాదిక గాశిస్తువిధించాలని నేను సూచిస్తున్నాను డెల్టా ప్రాంతంలో 46 లక్షల యకరాలభూమి ఉంది. సగటున యకరానికి 25 రూపాయలు పడతాయి "

ఆళువోపణశాఖ మంత్రి శ్రీ మల్లి పూడి వళ్ళంరాజు మాట్లాడుతూ అన్నిటి అంశాల్ని జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతనే మంత్రిమండలి అదనపుశిస్తులు విధించాలని నిర్ణయించిందంటూ బిల్లు శిస్తు హెచ్చింపును సమర్థించారు

(శ్రీ లుకలాపు లక్ష్మణదాసు (శ్రీకాకుళం) బిల్లు శాసనంగా వచ్చిన తర్వాత సామాన్య రైతాంగానికి వివక్షతారంగా పరిణమిస్తుందన్నారు

(శ్రీ పరకాల శేషావతారం (పశ్చిమ గోదావరి) నర్సాపూర్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ప్రాపిన లేఖను చదివి వినిపించారు. బిల్లు ప్రవేశ పెట్టడం ఫలితంగా రైతాంగంలో తీవ్రమైన అసంతృప్తి వ్యాపించిపోయిందనీ ప్రజలు కాంగ్రెసులో సభ్యులుగా చేరడానికి నిరాకరిస్తున్నారనీ రెండు పంటలు పండే ఒక యకరంలో వచ్చే 280 రూపాయల ఆదాయంలో ప్రస్తుతం అమల్లో వున్న ధరలు శిస్తు రేట్లను బట్టి 189 రూపాయలు ఖర్చును రైతు ఈనాడు భరిస్తున్నాడని శిస్తు రెటింపు చేసిన తర్వాత మిగులు ఇంకెంతో తగ్గిపోతుందని ఆ లేఖలో ఒక మండలి కాంగ్రెస్ అధ్యక్షుడు వ్రాశాడు

అయిదెకరాలు అంతకులోపువున్న కమతాలకు అదనపుశిస్తు విధింపు మండిమినహాయింపు ఇవ్వాలని అయిదెకరాలకు మించిన భూకమతాలపైన నలభైశాతంగా శిస్తు విధించాలని (శ్రీ శేషావతారం సూచించారు

(శ్రీ పోనుల గున్నయ్య (శ్రీకాకుళం) మాట్లాడుతూ తాను తన రేడియో జకవరానికి తిరిగివస్తే నల్లజండాలతో ఎదుర్కొంటారనీ తనకు చెల్లిగాములు ఉత్తరాలు వచ్చాయనీ స్వతంత్రజిల్లాకు వెళ్లటానికి భయంగాఉందనీ అన్నారు

అయితే కొన్నాళ్ల పాటు రాజధానిలోనే ఉండండి అని పాటి నాయకుడు అనటంతోటే శాసనసభ్యులకు ఇచ్చే 150 రూపాల జీతం రెటింపుచేసి రోజుకు 20 రూపాల చొప్పున అలవెన్సు యిప్పించాలని సూచించారు

రెవిన్యూమంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి బిల్లులోని ప్రభావాంశాల్ని వివరించి అదనపు శిస్తు విధింపు అవసరమేనని తెలిపారు

ఈ సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ముగిసింది. సమావేశానికి 200 మంది సభ్యులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభమైనప్పుడు సభ్యులు ఎవరూ లేరు. సమావేశం ముగిసేటప్పుడు సభ్యులు ఎవరూ లేర

ఇండియా పట్ల అమెరికా సహకారం

సెనేటర్ కూపర్ స్పష్టీకరణ

వాషింగ్టన్ జూలై 1

ఇండియాకు ముఖ్యమైన సమస్యల మీద ముఖ్యంగా గోవా కాశ్మీర్ వ్యవహారాలపై అమెరికా ఇండియా వ్యతిరేక వైఖరిని ప్రదర్శించిందంటూ ప్రధాని నెహ్రూ లోక్ సభలో చేసిన ఉపన్యాసాన్ని బాధతో చదివాను అని అమెరికా సెనేట్ లో ప్రసంగిస్తూ మోర్టన్ కూపర్ అన్నారు. నేను నా తరపున మాత్రమే మాట్లాడగలను. అయితే ఈ రెండు దేశాల మధ్య అనేక సంవత్సరాలుగా సత్సంబంధాలతో నిర్మించుకోబడిన సత్సంబంధాలు రెండు దేశాల నాయకుల ప్రకటనవల్ల దెబ్బతినే ప్రమాదం ఉన్నది గనుక నేను ఈ వేళ ఈ విషయం మీద మాట్లాడ కోరుతున్నాను. మన రెండు దేశాల మధ్య సత్సంబంధాలకు, మన ఉభయులకూ ప్రజాస్వామిక విలువలు విశాలాల శాంతియుత పరిష్కారం దేశాల సర్వస్వతంత్ర ప్రతిపత్తి విషయంలో ఇతర దేశాల తో శాంతికి వ్యతిరేకత వంటి ఒకే రకమైన విశ్వాసాలు ఉండటం కారణమని నేననుకుంటున్నాను. ఇండియాలో 1955 1956 సంవత్సరాలలో అమెరికా రాయబారిగా ఉన్నప్పటి నా అనుభవాన్ని బట్టి ఈ విషయం చెప్పగలను గోవా కాశ్మీరు విషయాలలో భారతీయులతో నిజ్జ ఉద్దేశాలు ఉన్నవి గోవా ఇండియాలోని ఒక భాగం కనుక [illegible] ప్రజాభిప్రాయాలు ఇండియాను [illegible] మంచిగా వదలి [illegible] కూడా అనుకుంటే [illegible] అయితే [illegible] దేశ విభజన కాలంలో ఇండియాలో [illegible] గా విభేదాలు ఉన్నవి గోవా ఇండియాలోని ఒక భాగం కనుక [illegible] ప్రజాభిప్రాయాలు ఇండియాను [illegible] మంచిగా వదలి [illegible] కూడా అనుకుంటే [illegible] అయితే [illegible] దేశ విభజన కాలంలో ఇండియాలో [illegible] విభేదాలు ఉన్నవి [illegible] సమస్యల మీద అమెరికా అవలంబించిన వైఖరి [illegible] ఇండియా [illegible] ఇట్లా చేస్తున్నదని ఇండియా [illegible] తీసుకోకూడదని నేను భావిస్తున్నాను. వివాదం ఏర్పడినప్పుడు సంప్రదింపుల ద్వారా పరస్పర [illegible] మిత్రులు [illegible] గా [illegible] అమెరికా వైఖరి [illegible] ఎప్పుడూ [illegible] అవలంబిస్తున్నది

అమెరికా [illegible] ఎంతగా [illegible] ఉన్నది 1956 లో సమితిలో [illegible] సమస్యలు [illegible] సోవియట్ [illegible] యలో [illegible] రుజువయింది [illegible] గనుక [illegible] ప్రయత్నిస్తుంటే [illegible] గదని [illegible] సోవియట్ [illegible] తోను రుగా [illegible] తోను [illegible] పెరుగుతున్నది

అమెరికా [illegible] తన [illegible] తన్నిస్తూ ఇండియా సోవియట్ సైనిక జెట్ విమానాలు కొనడం మెడలు విరిచే ప్రయత్నం చేస్తున్నట్టు పత్రికలలో వెలువడిన ఊహాగానాలు ఇండియాలో అమెరికా పట్ల కోపానికి కారణమైనట్లున్నది.

కమ్యూనిస్టు సైనా ఇండియా భూభాగాలను ఆక్రమించుకున్నదని అదేవినిగా ఇండియాకు చిక్కుకలిగిస్తున్నదని అమెరికాలో మనకు తెలుసును. అమెరికా పాకిస్తాన్ కి జెట్ విమానాలను ఇచ్చి ఉన్నందున ఇండియా సోవియట్ విమానాలను కొనాలని అనుకొని ఉండవచ్చునని కూడా గుర్తించబడింది.

అయినప్పటికీ అమెరికా తన ఆర్థిక సహాయ కార్యక్రమాల ద్వారా ఇండియా నిర్ణయాలను మార్చటానికి ఇదివరకు ప్రయత్నించలేదు ఇకప్రయత్నించదు; అని నాకునమ్మకమున్నది

అమెరికా ప్రెసిడెంటు ఐసెన్ హోవర్ ప్రభుత్వ కాలంలోను ఇప్పుడు ప్రెసిడెంటు కెన్నెడీ ప్రభుత్వ కాలంలోనూ ఇండియా విధించిన విధానాన్ని సద్విశ్వాసంతో స్వీకరించి గౌరవిస్తున్నది. కనుకనే ఈ విషయం మనకు ఆందోళనగా ఉన్నదని ఇండియాలోని మిత్రులకు చెబుతున్నారు

సోవియట్ నిపుణుల శిక్షణ అజమాయిషీ అవసరం గావించే అధునాతన ఆయుధాలను రష్యానుంచి కొనటం జరిగితే అందు ముందు అమెరికా రష్యాల దృష్ట్యా ఇండియా నిజమైన తటస్థ దేశంగా ఉండజాలని పరిస్థితి ఏర్పడుతున్నది అమెరికా ఆందోళన సహజమైనదే అందుకే ఇండియా [illegible] కు కావలసిన సైనిక సరంజామాలకు సోవియట్ యూనియన్ [illegible] అమెరికా నుంచి కూడా [illegible] వేరే దేశాలనుంచో తెచ్చుకోగలదని [illegible] లో అనేకమంది అడుగుతున్నారు

ఇక ఇండియాకు మన సహాయ కార్యక్రమం [illegible] గురించి [illegible] చెప్పగోరుతున్నాను ఇది కూడా [illegible] అనుభవం ఆధారంగా చెబుతున్నాను [illegible] లో నేను ఇండియాలో [illegible] ఇండియా తన [illegible] లక్ష్యాలను సాధించుకొనటంలో [illegible] కి అమెరికా సహాయం అందజేయాలని అప్పటి ప్రెసిడెంటు ఐసెన్ హోవర్ విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డలెస్ నిర్ణయించిన విషయం నాకు తెలుసును ప్రెసిడెంటు కెన్నెడీకూడా ఇదే నిర్ణయం చేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే

కాగా కాంగ్రెసుకి సంబంధించినంత వరకు ఈ విషయాలు చెప్పాలనుకొంటున్నాను ఇండియా, అమెరికాల మధ్య అప్పుడప్పుడు అభిప్రాయ భేదాలు ఏర్పడుతూ ఉండినప్పటికీ కాంగ్రెసు మాత్రం ప్రతిసారీ ప్రెసిడెంటు కెన్నెడీ అంతకు ముందు ప్రెసిడెంటు ఐసెన్ హోవర్ కోరిన విధంగా ఉదారంగా ఇండియాకు సహాయాన్ని అమోదిస్తూ వస్తున్నది.

ఇండియా ప్రభుత్వమూ పత్రికలూ అమెరికా విధానాలను గురించి ప్రెసిడెంటూ కాంగ్రెసు చెప్పేవీ, చేసేవీ మాత్రమే ఆధారంగా చూస్తారని వార్తా పత్రికల ప్రాతల ఆధారంగా నిర్ణయానికి రారని చాలగా ఆశించాను. స్వేచ్ఛగా పనిచేసే మన పత్రికలు ప్రజా సమస్యలను పూర్తిగా పరిశీలిస్తుంటాయి అట్లా చేయటం తప్పదు. ఇది సక్రమమైన పని కూడాను. అయితే అమెరికా విదేశాంగ విధానాన్ని నిర్ణయించేది ముఖ్యంగా ప్రెసిడెంటూ, కాంగ్రెసు మాత్రమే.

అంతేకాదు కాంగ్రెసు ఇంకా చేసింది ఇది ఇండియాకు సహాయం) ఒక విధానంగూడా కాంగ్రెస్ ప్రకటించింది.

1958లో అప్పట్లో సెనేటర్ గాఉన్న శ్రీ జాన్ ఎఫ్. కెన్నెడీ నేనూ కలసి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగా సెనేట్ దాన్ని ఆమోదించింది. ఇండియా ఆర్థిక అభివృద్ధి "అక్కడి ప్రజలకు ప్రజాస్వామిక విలువలకు వ్యవస్థలకు ప్రపంచంలో శాంతి సుస్థిరతలకు ముఖ్యమైంది గనుక దానికి అమెరికా సహాయం చేయాలని ఆ తీర్మానం కోరుతున్నది

1959 లో అప్పటి సెనేటర్ కెన్నెడీ ఇప్పటి ప్రెసిడెంటు కెన్నెడీ నేనూ మరొక తీర్మానం ప్రతిపాదించాము. ఇండియా ఆర్థికావసరాల స్వరూప స్వభావాలను గురించి ఇండియాతో సంప్రదింపులు జరపటానికి ఒక అంతర్జాతీయ రాయబారవర్గాన్ని ఏర్పాటుచేసే విషయమై ఇతర ప్రజాస్వామిక దేశాలతోనూ అంతర్జాతీయ సంస్థలతోనూ అమెరికా ప్రెసిడెంటు మాట్లాడవలసిందిగా ఆ తీర్మానం కోరింది. ఇండియా ఆర్థిక ప్రణాళికలకు అవసరంగా కావలసిన సహాయాన్ని ఇతర దేశాలనుంచి కూడా వచ్చేటట్టు వారిలో ఆసక్తి కల్గించటం దాని ఉద్దేశ్యం

ఆ తీర్మానాన్ని కాంగ్రెసు ఆమోదించింది. ఆ పైన ఆటువంటి రాయబార వర్గం ఒకదాన్ని ఇండియా అనుమతిలో అక్కడికి పంపవలసిందిగా అమెరికా విదేశాంగ శాఖ ప్రపంచ బ్యాంకును కోరింది. అంతట ప్రపంచ బ్యాంకు ఫ్రాంక్ ఫర్ట్ డ్యూటీ బ్యాంకు చైర్మన్ జె ఎల్స్ లండన్‌లోని లాయిడ్స్ బ్యాంకు చైర్మన్ సర్ ఆలివర్ ఫ్రాంక్స్ న్యూయార్క్ ఫెడరల్ రిజర్వు బ్యాంకు మాజీ చైర్మన్ ఎలాన్ స్పొల్డింగ్ తో కూడిన రాయబార వర్గాన్ని ఇండియాకు పంపింది.

అమెరికా కాంగ్రెసు తీర్మానం మూలాధారంగా ఏర్పాటయిన ఈ రాయబార వర్గం కృషి ఎయిడ్ ఇండియా కన్సార్షియం రూపొందటానికి తోడ్పడింది. దీని ద్వారా ఇతర దేశాలు ఇండియా ఆర్థికాభివృద్ధి కృషికి ఏటా సహాయం అందజేస్తున్నవి. అయితే అభివృద్ధి కృషిలో ఇండియా చేస్తున్న దే అమెరికా తదితర దేశాలన్నికలసి చేస్తున్న దాని కంటే ఎక్కువ అనుకోండి. శ్రీ నెహ్రూ గత వారంలో సూచించినట్లు ఈ దేశాల బృందం చేస్తున్న సహాయం ఇండియా ప్రణాళికలకు అతి ముఖ్యమైనది.

ఇండియాకు మన ఆర్థిక సహాయ కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతున్నది మనం ఎప్పుడూ పరతులలో సహాయం ఇవ్వలేదు సమితిలో గాని ఇతర తావుల గాని ఇండియా విధానాలను మలచటానికి ఈ సమయాన్ని వినియోగించుకోవాలని నాకు తెలిసినంత వరకూ ఎన్నడూ ప్రయత్నించటం జరగలేదు 'ఇండియా ప్రజలకు ప్రజాస్వామిక విలువలకు వ్యవస్థలకు ప్రపంచంలో శాంతి సుస్థిరతలకు ఇండియా ఆర్థికాభివృద్ధి ప్రాముఖ్యాన్ని ఈ కాంగ్రెసు గుర్తిస్తున్నది," అన్న కెన్నెడీ కూపర్ తీర్మాన భాగంలో అమెరికా ఇండియాకు సహాయం చేయటంలో దాని ఉద్దేశాలు స్పష్టంగా కనపడతవి. ఈ తీర్మానాన్ని కాంగ్రెసు 1959లో అమోదించింది

అమెరికా ఇండియా వ్యతిరేక దేశం వివాదాలు శాంతియుతంగా పరిష్కారం కావాలని ధర్మబద్ధమైన శాంతి కావాలని కోరే దేశం మాత్రమే అమెరికా ఈ రెండు దేశాలకు సంబంధించిన రెండు గొప్ప లక్ష్యాలలో అమెరికా ఇండియా పక్షపాతి అని నా నమ్మకం.

అందులో ఒకటి ఇండియా తదితర స్వతంత్ర దేశాలు వాటిస్వాతంత్ర్యాన్ని సర్వసత్తాక ప్రతిపత్తిని నిలబెట్టుకోవాలన్నది. మరొకటి-ఇండియా తన ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను సాధించగలగాలన్నది

అమెరికాలోను ఇండియాలోను కూడా ముఖ్య విషయాలను జ్ఞాపకం పెట్టుకోవలసిన అవసరం ఉన్నదన్న నమ్మకంతో ఈసంగతులుచెబుతున్నాను ప్రెసిడెంట్ కెన్నెడీఅల్లా చేస్తారని నాకు నమ్మకమున్నది ప్రధాని నెహ్రూతో నాకున్న పరిచయాను భవాన్ని బట్టి ఆయనకు అమెరికా పట్ల స్నేహభావం న్యాయభావం ఉన్నవని నాకు తెలుసు ఇండియాలో అమెరికా తోడి సత్సంబంధాలను సద్భావాన్ని నిలబెట్టటానికి ఆయన తన గొప్ప పలుకుబడిన ఉపయోగిస్తారని చాల ఆశిస్తున్నాను.

ఉపాధ్యాయుల దినోత్సవం

రాష్ట్రపతి జన్మదినంరోజున జరిపాలని నిర్ణయం

న్యూఢిల్లీ జూలై 1

ఈ సంవత్సరం మొదలుకొని రాష్ట్రపతి రాధాకృష్ణన్ జన్మదినమైన ఐదవ సెప్టెంబరు తేది ప్రతి సంవత్సరమూ "ఉపాధ్యాయుల దినం"గా పాటించబడుతుందని తెలుస్తున్నది

ఉపాధ్యాయ సంఘాల జాతీయనిధి ధర్మకర్తల సంఘం తన జన్మదినాన్ని 'ఉపాధ్యాయుల దినం"గా జరుపుటకు అనుమతించాల్సిందని కోరగా రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఇందుకు సమ్మతించారని తెలుస్తుంది.

నట్టడవిలో దొంగసారా స్థావరి

ఎనిమిదిబటీలు అధికారులస్వాధీనం

హైదరాబాదు జూలై 1

హైదరాబాదుజిల్లా ఎక్సైజ్ సంచార సిబ్బంది శ్రీ గజానన్ ప్రసాద్ సర్కిల్ ఇన్స్పెక్టరు అధ్వర్యంలో కప్పలగూడ వద్దంచెరు, దర్గా ఖలీజ్ ఖాన్ గ్రామాలపై నిన్నటి ఉదయం దాడిజరిపి నడుస్తూన్న ఎనిమిది సారాభట్టీలను పట్టుకొని 250 గ్యాలన్ల "గుడుంబా" 50 000 గ్యాలనుల బెల్లపు పానకాన్ని వాశనం చేశారు.

ఎక్సైజు శాఖవారు 10 మంది వ్యక్తులను స్వాధీన పరచుకొన్నారు. దట్టమైన అడవిలో కొండలనడుమ ఈదొంగ సారా తయారుచేయబడుతూ ఉండింది.

(పి.ఎస్.ఎస్)

ఎలెక్షన్ కమిషన్‌చే కాంగ్రెస్ సభ్యుని అనర్హత తొలగింపు

హైదరాబాదు జూలై 1

ఎన్నికల లెక్కలు సమర్పించని కారణంగా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం ఆర్. అప్పారావు పై విధించినఅనర్హతను ఎలెక్షన్ కమిషన్ తొలగించిందని ఒక గెజెట్ నోటిఫికేషన్ తెలుపుతూంది.

(ఎ. ఎస్. ఎస్)

రైల్వే ఛార్జీలు హెచ్చించినందుకు నిరసన ప్రదర్శనలు

పూనా జూలై 1

హిందూమహాసభ సభ్యులు కొందరు నిన్న రాత్రి పూనా రైల్వే స్టేషన్ ఎదుట ఛార్జీలు హెచ్చించినందుకు నిరసనగా ప్రదర్శనలు జరిపారు వారు స్టేషన్ మాస్టర్ కు ఒక వినతి పత్రాన్ని కూడా అందజేసి, సెంట్రల్ రైల్వే మంత్రికి దానిని అందజేయవలసిందిగా కోరారు. [పి.టి.ఐ.]

డాక్టర్ రాయ్‌మృతికి ప్రముఖుల సంతాపం

ముఖ్యమంత్రులకు శిరోమణిక్యం

డాక్టరు బి. సి. రాయ్. శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌ల అస్తమయం దేశానికి తీరని లోటు అని ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ రామకృష్ణారావు తమ సందేశంలో ఇంకా ఇలా అన్నారు.

"ప్రముఖ నాయకులు బాబూ పురుషోత్తమ దాస్ టాండన్, డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ ఇరువురునీ దేశం నేడు కోల్పోయింది. దీర్ఘకాలంగా శ్రీ టాండన్ అస్వస్థులుగా ఉన్నారు

ముఖ్యమంత్రులందరకూ శిరోమణిగానూ పశ్చిమ బెంగాల్ కు మకుటం లేని మహారాజుగానూ డాక్టర్ రాయ్ విలసిల్లారు. 80 సంవత్సరాలు పూర్తి అయిన నేడే డాక్టర్ రాయ్ ఇహలోక యాత్ర చాలించడం విచారకరం. ఈ వయస్సులో కూడా డాక్టర్ రాయ్ పరుగులైన దేశనాయకులలో ఒకరు. ఆయన జీవితం త్యాగానికి మరోపేరు.

"అత్యున్నత సంప్రదాయాలతో విలసిల్లిన మానవోత్తముడు శ్రీ టాండన్ గొప్ప దేశభక్తుడు. మహోన్నతమైన శీలసంపన్నుడు. పురాతన భారత సంప్రదాయాలు మూర్తీభవించిన మనిషి.

"ఎంతోమంది మహామహులు కాలగర్భంలో కలసి పోయారు.ఆ సందర్భాలలో అవాంఛనీయమైన మనం మిగిలిపోయాం కాని వారి సేవా నిరతి ఔన్నత్యాలు ఎన్నో తరాల వరకూ అలాగే నిలచి పోతాయి".

శ్రీనీలం సంజీవరెడ్డి సంతాపం

ప్రముఖ నాయకులు స్వాతంత్ర్య సంగ్రామ యోధులూ అయిన డాక్టర్ రాయ్, టాండన్ జీల అస్తమయం దేశానికి తీరని లోటు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తమ సంతాప సందేశం పంపారు.

శ్రీ సంజీవరెడ్డి తమ సందేశంలో ఇంకా పేర్కొన్నారు.

"శ్రీ టాండన్, డాక్టరు బి. సి. రాయ్ ఉభయులూ స్వతంత్ర భారత నిర్మాణానికి కృషి సలిపిన మహామనుభావులు స్వాతంత్ర్య సముపార్జనా సంతరం వెలుగు చూపిన ఆదర్శ పుంగవులు ఒకే రోజున రెండుతారలూ రాలిపోయాయి ఈ విచారం నుంచి తేరుకోవడానికి చాలా కాలం పడుతుంది.

"డాక్టర్ రాయ్ నిర్యాణవార్త ఆకస్మికంగా చెవినబడడంతో స్థంభీభూతుడనైనాను. వారి అస్తమయం ఒక్క బెంగాల్ కే కాకుండా యావద్భారతానికే తీరనిలోటు" అని డాక్టర్ రాజేంద్రప్రసాద్ తన సంతాప సందేశం పంపారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజా నాయుడికి ద్వారా డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ సంతాప సందేశాన్ని పంపారు. డాక్టర్ రాయ్ కుటుంబానికి తన విచారాన్ని తెలుపవలసినదిగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆ సందేశంలో కోరారు.

తల్లి, కూతుళ్ళ హత్య

హైదరాబాద్, జూన్ 30

జహీరాబాద్ లోని అమలాబాద్ గ్రామంలో ఒకకూతురు హత్యచేయబడ్డ తన తల్లిని అనుసరించిన ఒక దుర్ఘటన సమాచారం తెలిసింది.

జూన్ 22వాడు 50పండ్ల వయస్సు గల దుర్గాబాయి అనేఆమె నెవరో అజ్ఞాత వ్యక్తులెవరో హత్యచేసి శవాన్ని మంజీరానదిలో పడవేశారు. పోలీసుల సహాయంతో శవాన్ని బయటికితీసి పంచినామా' తరువాత ఆ శవం బంధువులకు అంత్యక్రియల కొప్పజెప్పారు. అంత్యకర్మనుండి తిరిగివచ్చిన జనులు ఆమె కూతురు దేహం బావిలో తేలుటను చూచి ఆశ్చర్యపోయారు, పోలీసు దర్యాప్తు జరుగుతున్నది.

ఇరియన్ సమస్యపై సంప్రతింపులు

హాలండ్ వైఖరి ఇప్పుడు కొంత సుముఖంగా ఉన్నట్టు సుబాంద్రియో వివరణ

జకార్తా, జూలై 1

పశ్చిమ ఇరియన్ సమస్యపై సంప్రతి పుల విషయంలో హాలండ్ వైఖరి ఇండోనీషియా షరతులకు ఇప్పుడు దగరగా వస్తున్నట్టు కానవస్తున్నదని ఇండోనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో అన్నారు. సంప్రతింపులు పునరుద్ధరించవలసిందిగా ఇటీవల ఉభాంట్ ప్రెసిడెంట్ సుకర్నో చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని ఆయన పై విధంగా అన్నారు.

(ఎ.పి)

తల్లి, కూతుళ్ళ హత్య

హైదరాబాద్, జూన్ 30

జహీరాబాద్ లోని అమలాబాద్ గ్రామంలో ఒకకూతురు హత్యచేయబడ్డ తన తల్లిని అనుసరించిన ఒక దుర్ఘటన సమాచారం తెలిసింది.

జూన్ 22వాడు 50పండ్ల వయస్సు గల దుర్గాబాయి అనేఆమె నెవరో అజ్ఞాత వ్యక్తులెవరో హత్యచేసి శవాన్ని మంజీరానదిలో పడవేశారు. పోలీసుల సహాయంతో శవాన్ని బయటికితీసి పంచినామా' తరువాత ఆ శవం బంధువులకు అంత్యక్రియల కొప్పజెప్పారు. అంత్యకర్మనుండి తిరిగివచ్చిన జనులు ఆమె కూతురు దేహం బావిలో తేలుటను చూచి ఆశ్చర్యపోయారు, పోలీసు దర్యాప్తు జరుగుతున్నది.

'చెట్టుపై చేయి చేసుకోవడం మనిషిపై చేయి చేసుకోవడమే'

ప్రకృతిని ప్రేమించి తాదాత్మ్యం పొందడం నేర్చుకోవాలని వన మహోత్సవాన్ని ప్రారంభిస్తూ నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ జూలై 1

తగిన కారణం లేకుండా ప్రపుల్లంగా పెరిగిన వృక్షాలను నరకడం, ప్రకృతిపట నేరంగా ప్రవర్తించినట్లేననీ చట్టరీత్యా అటివారిని శిక్షార్హులను చేయాలనీ ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

వనమూడవ వనమహోత్సవానికి నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ. ప్రపుల్లంగా పెరిగిన వృక్షాన్ని నరకడం చూస్తే తనకు అమితమైన బాధ కలుగుతుందని ఆ విధంగా దానిని నరకడం మానవుని తల నరుకుతున్నట్లు ఉంటూందని, ఈ విధమైన చర్యలు జరిపేవారిని శిక్షించడం అవసరమని తాను భావిస్తానని ప్రధాని నెహ్రూ అన్నారు.

వన మహోత్సవ సందర్భంలో పెక్కు మొక్కలను నాటిన తరువాత వాటి పట్ల అశ్రద్ధ పూనడం వల్ల ప్రయోజనం లేదని ఆయన అన్నారు.

ఒక చెటును నరికి దానిస్థానే కొత్త మొక్కను నాటక పోవడం విచారకరమని తత్ఫలితంగా ఈ నాడు ఎన్నోరహదారులపైనేనీడే కాకుండా పోయినవనీ అందువల్ల ఒక చెట్టును నరికితే దాని స్థానే కొత్తదానిని నాటాలనీ ప్రధాని సూచించారు.

డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్ ప్రసంగం

మొక్కను నాటడం ఎంతముఖ్యమో శ్రద్ధతో దానిని పెంచడం కూడా అంతే ముఖ్యమని కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ నేడిక్కడ అన్నారు.

ఈ వనమహోత్సవ సందర్భంలో ఆకాశవాణి నుంచి ప్రసంగిస్తూ మంత్రి పై విధంగా అన్నారు.

ఒక క్రమపద్ధతిలో వృక్షాలను పెంచే బాధ్యతను వంచాయితీలు, బ్లాకులు తీసుకోవాలని ఆయన అన్నారు.

దేశానికి అవసరమైన నీరు లభ్యం కావడానికి అడవులు ఎంతో ఉపకరిస్తాయని ఆయన అన్నారు జీవన ప్రమాణాల పెరుగుదలకై పరిశ్రమలను విస్తృత పరుస్తున్న దృష్ట్యా ముడి పదార్థాలకు అడవులు ఎంతైనా అవసరమని ఆయనఅన్నారు. పి. టి. ఐ.)

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E., Editor: Gora Sastri.

డాక్టర్ రాయ్ జీవిత చరిత్ర

[1వ పేజీ తరువాయి]

మెడికల్ ప్రాక్టీషనర్స్‌గా భవిష్యత్తులో వారు ప్రవర్తించ వలసిన విధానం గురించి కూడా బోధించారు.

కొంతకాలానికి డాక్టర్ రాయ్ కలకత్తా విశ్వవిద్యాలయ పరిపాలనలో ప్రముఖ పాత్ర వహించారు. జీవితాంతం వరకు ఆయన విశ్వవిద్యాలయ వ్యవహారాల్లో శ్రద్ధచూపుతునే వుండేవారు 1942నుంచి 1944వరకు డాక్టర్ రాయ్ కలకత్తా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా వున్నారు.

1920-21 లో సహాయ నిరాకరణ ఉద్యమంలో దేశబంధుచిత్తరంజన్ దాస్ ప్రవేశించగానే డాక్టర్ రాయ్ రాజకీయాల్లో ఆసక్తి అధికమైంది చాలా త్వరలోనే ఆయన బెంగాల్ నాయకుల్లో ప్రముఖులయ్యారు.

స్వరాజ్య పార్టీ స్థాపనతో డాక్టర్ రాయ్ మరింత ప్రాముఖ్యతలోనికి వచ్చారు. ఆ పార్టీ అభ్యర్థిగా ఆయన 1923 లో బెంగాల్ శాసన సభకు జరిగిన ఒక ఎన్నికలో సర్ సురేంద్రనాథ్ బెనర్జీవంటి ప్రఖ్యాత నాయకుణ్ణే ఓడించారు

బెంగాల్ కాంగ్రెస్‌లో ఆయన సుభాస్ చంద్రబోస్ వర్గాన్ని బలపరిచారు.

కలకత్తా మేయర్‌గా ఎన్నికైన డాక్టర్ రాయ్ శాసనధిక్కరణోద్యమంలో పాల్గొన్నందుకు ఆ నెల్లి కారాగార వాసంచేశారు.

1933 లో మహాత్మాగాంధి ఎర్రవాడ జైలులో తన చారిత్రాత్మక నిరశన ప్రతాన్ని ప్రారంభించినప్పుడు డాక్టర్ రాయ్ గాంధీజీ ప్రక్కనే వున్నారు

అప్పట్నించి తనకెప్పుడు అస్వస్థత కలిగినా గాంధీజీ ఆయన్నే పిలిపించుకొనేవారు.

1934 లో ప్రథమకాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు స్థాపనలో ఆయనకు పాత్రవుంది

1947 లో డాక్టర్ రాయ్ అమెరికా పర్యటనలోవుండగా యు. పి గవర్నర్ పదవికి నియమింపబడ్డారు గాని ఆ నియామకాన్ని ఆయన అంగీకరించలేదు

1948 జనవరిలో డాక్టర్ ప్రఫుల్ల ఘోష్ రాజీనామా అనంతరం పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకునిగా ఆయన ఎన్నుకోబడ్డారు. స్వతంత్ర భారతదేశంలో పశ్చిమబెంగాల్ కు డాక్టర్ రాయ్ రెండవ ముఖ్యమంత్రి అయ్యారు.

తూర్పుపాకిస్తాన్ శాంతిశీకుల వలస ఎన్నికల్లో కమ్యూనిస్ట్ విజయాలు మతకలహాలు నిరుద్యోగం మధ్యతరగతి ప్రజల్లో అసంతృప్తిలాంటి సమస్యల్ని ఆయన పరిష్కరించవలసివచ్చింది బెంగాల్ ను పారిశ్రామికం చెయ్యటంలో ఆయన ప్రదర్శించిన ధైర్యం ఊహాశక్తి చిరస్మరణీయాలు.

1952 లో ప్రథమసాధారణ ఎన్నికలతర్వాత ఆయన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా రెండవమంత్రివర్గాన్ని స్థాపించారు 1957 లో మూడవమంత్రి వర్గాన్ని, 1962 లో నాల్గవమంత్రి వర్గాన్ని ఏర్పాటుచేశారు.

జాతీయోద్యమంలో ప్రధాన పాత్రవహించిన యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియాను ప్రారంభించారు డాక్టర్ రాయ్.

ఒరిస్సాలో సంతాప ప్రకటన

డాక్టర్ రాయ్ అస్తమయ వార్త తెలియగానే రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజుల పాటు సంతాప ప్రకటన చేస్తూ ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ విజయానంద పట్నాయక్ ఉత్తర్వుజారీచేశారు.

కాటంగా పట్ల వైఖరిలో మార్పు సంభవం

ప్రెసిడెంట్ కసావుబూ హెచ్చరిక

లియాపోల్డ్‌విల్ జూలై 1

పోంబీ నాయకత్వం లోని కటాంగాట్ల కాంగో తన సమరస వైఖరిని మార్పు కోవలసి ఉన్నదని కాంగో అధ్యక్షుడు కసావుబూ నిన్న ఇక్కడ అన్నారు.

కాంగో రిపబ్లిక్ ద్విశతీయ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ శాంతియుతంగా కటాంగను తిరిగి కాంగోలో విలీనం చేయడమే మన వాంఛితం. నిరిల్లో అదేలా పోంబేల మధ్య జరిగిన సంప్రదింపులవల్ల సత్ఫలితాలువస్తాయని ఆశించాం కాని పోంబీ ఆ సంప్రదింపులకు భంగం కలిగించాడు అని కసావుబూ అన్నారు. అందువల్ల ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడినదని ఆయన అన్నారు.

కాంగో రాజకీయ సంస్థల భవితవ్యాన్ని ప్రస్తావిస్తూ దేశ ఐక్యతకూ, ప్రాంతీయ స్వపరిపాలనా ప్రతిపత్తికి మధ్య ఈ సంస్థలు సామరస్యాన్ని సాధించలేక పోయాయనీ అదే లాపోంబీ చర్చలు విఫలం కావడానికి ఇది కూడా ఒక కారణమని కసావుబూ వివరించారు. (ఎ. ఎఫ్. పి)

మోంట్రియల్, జూలై 1

ఒక దేశంలో మరొకరి విమానాలు దిగడానికి వీలుగా కుదుర్చుకొన్న సప్పందపై లైబీరియా, మాలి ప్రతినిధులు నిన్న సంతకాలు చేశారు.

[ఎ. పి.]

రువాండా, బురిండీలను రష్యా గుర్తింపు

టాస్ ప్రకటన

మాస్కో, జూలై

రువాండా బురుండీల పేరుతో నేడు స్వాతంత్ర్యం పొందిన రెండు ఆఫ్రికన్ రాజ్యాలు రువాండా ఉరుండీలను గుర్తిస్తు రష్యా నిన్న ఒక ప్రకటన చేసింది.

ఆ రెండు రాజ్యాలతో దౌత్య సంబంధాలు నెలకొల్పు కోవడానికి కూడా సంసిద్ధంగా ఉన్నట్టు టాస్ ప్రకటించినది, బురుండీ రాజుకు రువాండా అధ్యక్షునికి కృశ్చేవ్ బ్రిజ్నేవ్‌లు శుభాకాంక్షలు తెలిపినట్లు కూడా టాస్ పేర్కొన్నది. (ఎ.పి.)

పశువుల వేలం అమ్మకం

ముర్రా మరాట్వాడా దియోనీ జాతికి చెందిన 200 పశువులు బాటి పిల్లలు బల్లారి బికనీర్ గొర్రెలు (హిమాయత్ సాగర్) రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ కాటిల్ బ్రీడింగ్ అండ్ డెయిరీ ఫారమ్ ఫోన్ 5548)వద్ద 1962జూలై 8 ఆదివారం, 9 సోమవారంనాడు ఉదయం 11 గంటలకు వేలం చేయబడుతుంది. ఘాస్యాములకు కాటిలీ బ్రీడర్స్ డెయిరీ ఫార్మర్లకు మంచి అవకాశం. కర పత్రాలు దొరుకగలవు.

ఎస్టేట్ ఆఫీసర్స్
కాచిగూడ హైదరాబాద్
ఫోన్ : 34969, 36776

మీరు ఈ నెల ప్రీమియం చెల్లించాలి కదా?

అయితే సకాలములో ప్రీమియం నోటీసులో సూచించిన కార్యాలయములో మాత్రమే చెల్లించండి.

డబ్బుతో కూడ ప్రీమియం నోటీసు జతపరచండి. ఆనోటీసు మీ వద్ద లేకపోతే క్రింది వివరాలు తెలుపుతూ పరైన కార్యాలయములో ప్రీమియం చెల్లించండి :

- మీ పట్టా నెంబరు
- గడువు తేదీ
- చెల్లించు విధము (మాసవారీ, త్రైమాసికము, అర్ధ సం. రం., సారిసా)
- యూనిటు పేరు (ఇంతకు పూర్వ యూనిట్ మీ పట్టా పత్రకపోతే చూడవచ్చును)

ప్రీమియం సమర్పించేయంత్రకు కార్పొరేషనే అనుమతించబడిన బ్యాంకు ద్వారా చెల్లించవచ్చును పై సూచనల వివరాలన్ని బ్యాంకునకు తెలపకుండా, అందవల్ల ఆ బ్యాంకు పరైన కార్యాలయమునకు సమాచారమును పంపుట సంభవమగును.

ప్రీమియం నోటీసు మీకు అందక పోతే జీవితబీమాదారుకు మీకు జరగవచ్చు.

సకాలములో ప్రీమియం చెల్లించండి

జీవిత భీమా —
మీరు భీమా చేసిన